# వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..



విలేకరులు కావలెను

http://vaasthavanestham.com

వాస్తవ నేస్తం తెలుగు దిన పత్రిక

సంప్రదించండి

తెలంగాణ 8099779988

ఆంధ్రప్రదేశ్ 9985337979



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో

వాస్తవ నేస్తం దిన పత్రికలో పనిచేయుటకు ఉత్సాహవంతులైన

- జిల్లా బ్యూరో చీఫ్‌లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టలు
- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు
- మండల రిపోర్టర్లు కావలెను



సంపుటి : 2 సంచిక : 249 గురువారం 21 మార్చి 2024 పేజీలు : 8 వెల : 5/-

Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri




## రైల్ టికెట్ ధర తక్కువే.. ఆదాయం రూ.లక్షల కోట్లు

- ప్రయాణ టికెట్ల ద్వారా రైల్వే ఆదాయం రూ.63 వేలకోట్లే
- గతేదాది మొత్తం ఆదాయం మాత్రం రూ.2.4లక్షల కోట్లు
- రైల్వే ఇతర మార్గాల్లో డబ్బు సంపాదన

# విలీనమే.. లక్ష్యం

- "మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అన్న వ్యాఖ్యలు
- ఒకవైపు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుతో బాధలో బీఆర్ఎస్ నేతలు
- మరోవైపు పాత వారిని కాదని బీజేపీ కొత్త వారికి టికెట్లు ఇచ్చి, పెద్ద పీట వేయడంతో ఆ పార్టీలో అంతర్గత అసంతృప్తి
- కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా గేట్లెత్తేయడంతో ప్రత్యర్థి పార్టీలకు ఊహించని షాకులు
- రోజుకోక నాయకులు కాంగ్రెస్‌లో చేరిక



హైదరాబాద్

"మేం గేట్లు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుంది". ఇవి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డి అన్న మాటలు. ఇప్పుడు అన్నంత పని చేశారు. బీఆర్ఎస్ నేతలు కారు దిగి హస్తం గూటికి వరుస కడుతున్నారు. ఒకవైపు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుతో బీఆర్ఎస్ నేతలు బాధలో ఉన్నారు. మరోవైపు పాత వారిని కాదని బీజేపీ కొత్త వారికి టికెట్లు ఇచ్చి, పెద్ద పీట వేయడంతో ఆ పార్టీలో అంతర్గత అసంతృప్తి రగులుతున్నది. ఆ రెండు పార్టీలు అంతర్గత ఇబ్బందులను ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా గేట్లెత్తేయడంతో ప్రత్యర్థి పార్టీలకు ఊహించని షాకులు తగులుతున్నాయి. ఈ పరిణామాలు ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. చాలా రోజుల కిందటే పెద్దపల్లి సిట్టింగ్ ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్‌లో చేరారు. రెండు రోజుల కిందట బీఆర్ఎస్ సిట్టింగ్ ఎంపీ పసునూరి -మిగతా3లో

## లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే సీపీఎం.. భువనగిరి అభ్యర్థిగా జహంగీర్

హైదరాబాద్: అసెంబ్లీ ఎన్నికల్లో పొత్తుకు దూరంగా ఉన్న సీపీఎం.. లోక్‌సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్లాని నిర్ణయించుకుంది. బుధవారం జరిగిన పార్టీ కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకుంది. అంతేకాదు.. భువనగిరి అభ్యర్థిగా జహంగీర్‌ను ప్రకటించిన సీపీఎం మిగతా స్థానాలకు త్వరలోనే అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తామని తెలిపింది.



## రైతులంటే.. మీకు ఎందుకింత చిన్నచూపు?



- సీఎం రేవంత్‌రెడ్డిపై కేటీఆర్ ఫైర్
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్స్ వేదికగా కేటీఆర్ ప్రశ్నల వర్షం
- ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న రైతులపై కనికరం లేదా..? అని నిలదీత
- హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొట్టీ కొట్టీ.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? అని ప్రశ్న
- అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై భారత రైతు సమితి పోరాడుతూనే ఉంటుందన్న కేటీఆర్

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎక్స్ (ట్విట్టర్) వేదికగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నల వర్షం కురిపించారు. 'ముఖ్యమంత్రి గారు.. రైతులంటే.. మీకు ఎందుకింత చిన్నచూపు..?' అని నిలదీశారు. ఈ ప్రభుత్వం నిన్న.. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని... నేడు.. వడగండ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని విమర్శించారు. రైతులంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత చిన్నచూపు -మిగతా3లో

## అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం...

- కిడ్నాప్ చేశామంటూ గుర్తుతెలియని వ్యక్తుల నుంచి ఫోన్
- మార్చి 7వ తేదీ నుంచి కనిపించకుండా పోయిన విద్యార్థి అబ్దుల్
- క్లీవ్‌లాండ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన బంధువులు, సన్నిహితులు
- 1200 డాలర్లు ఇస్తే సురక్షితంగా వదిలిపెడతామని తల్లిదండ్రులకు గుర్తు తెలియని వ్యక్తుల ఫోన్





## సచివాలయంలోకి పబ్లిక్‌కు నో ఎంట్రీ!

- నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమలుల్లోకి
- మే 13న లోక్‌సభ ఎన్నికలు
- శాఖల వారీగా పనులు ఉంటే తప్ప సెక్రటేరియట్‌లోకి అనుమతిపై ఆంక్షలు
- ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా

హైదరాబాద్

దేశవ్యాప్తంగా జరుగనున్న సార్వత్రిక ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేయడంతో ఎన్నికల కోడ్ అమలుల్లోకి వచ్చేసింది. తెలంగాణలో మే 13న లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. దీంతో రాష్ట్రంలో కూడా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చింది. అటు సెక్రటేరియట్‌కు ఎన్నికల కోడ్ వర్తించడంతో మంత్రులను కలిసేందుకు వచ్చే ప్రజలకు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు అధికారులు. కోడ్ అమలులో ఉన్నందున మంత్రుల ఛాంబర్‌కు అనుమతి లేదని అధికారులు స్పష్టం చేశారు. శాఖల వారీగా పనులు ఉంటే తప్ప సెక్రటేరియట్‌లోకి అనుమతిపై ఆంక్షలు విధించారు. ఇప్పటికే ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రభుత్వం తాత్కాలికంగా వాయిదా వేసింది. ప్రజలను ప్రలోభాలకు గురిచేసే ఏ కార్యక్రమాలను అమలు చేయొద్దంటూ ఈసీ నిర్ణయం తీసుకుంది. కోడ్ రాక ముందు నిత్యం వివిధ సమస్యలపై సెక్రటేరియట్‌కు పబ్లిక్ క్యూకట్టారు. కోడ్ అమల్లో ఉన్నందున అధికారిక నిర్ణయాలకు -మిగతా3లో

# తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించారు హైకోర్టు చీఫ్ జస్టిస్ లోక్ ఆరాధే
- గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాలు, రాష్ట్రస్థితిగతులపై నూతన గవర్నర్ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్ చర్చలు
- గతంలో ఆ రాష్ట్రానికి బీజేపీ చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా పలు కీలకపదవుల్లో పనిచేసిన ఘనత




హైదరాబాద్

ఝార్ఖండ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణన్ తెలంగాణ గవర్నర్‌గా ఇవాళ ప్రమాణం చేశారు. రాధాకృష్ణన్‌తో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అలోక్ ఆరాధే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతోపాటు మంత్రులు, ఇతర ముఖ్య నాయకులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. మొన్నటి వరకు తెలంగాణ గవర్నర్‌గా ఉన్న తమిళిసై రాజీనామా చేశారు. ఆమె ప్రత్యక్ష రాజకీయాల్లోకివెళు తున్నందున తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని రాష్ట్రపతికి పంపించారు. వెంటనే తమిళిసై రాజీనామాను ఆమోదించిన -మిగతా3లో

## 'ఫ్లై91' విమానయాన సంస్థ బంపరాఫర్




- రూ.1991కే హైదరాబాద్ నుంచి గోవా వెళ్లొచ్చు..!
- ఇటీవలే గోవా కేంద్రంగా తన వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిన 'ఫ్లై91'
- హైదరాబాద్ నుంచి గోవాకు మంగళవారం ప్రారంభమైన కొత్త విమాన సర్వీస్
- హైదరాబాద్ నుంచి సింధుదుర్గ్, గోవాకు వారానికి రెండు విమాన సర్వీసులు నడిపిస్తామన్న సంస్థ సీఈఓ మనోజ్ చాకో

## తన ఫోన్ కాల్ రికార్డ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపిస్తున్నారు



- సీఎస్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఫిర్యాదు
- తన ఫోన్ కాల్‌ను రికార్డ్ చేసి ఇతరులకు పంపిస్తున్న సదరు ఆర్డీవోపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి
- బండి సంజయ్‌ని అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో చెప్పాలని డిమాండ్
- కిషన్ రెడ్డిని అధ్యక్షుడిగా కేసీఆర్ అపాయింట్ చేయించారన్న మంత్రి

# బరిలో బాబాయ్..అబ్బాయ్! గెలుపెవరిదో..

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో దేశవ్యాప్తంగా పలు ప్రత్యేకతలు చోటుచేసుకుంటున్నాయి. కుటుంబ సభ్యులే విరోధులుగా బరిలోకి దిగుతున్నారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో తన చిన్నాన్న పశుపతి కుమార్ పరాస్‌పై హాజీపూర్ నుంచి పోటీ చేస్తానని లోక్ జనశక్తి పార్టీ నాయకుడు చిరాగ్ పాశ్వాన్ ప్రకటించారు. 'నాన్న కర్మభూమి అయిన హాజీపూర్ నుంచి లోక్ జనశక్తి పార్టీ (రామ్‌విలాస్), ఎన్‌డీఏ అభ్యర్థిగా నేను పోటీ చేయడం ఖాయం. ఆయనకు (పశుపతి కుమార్ పరాస్) స్వాగతం (అక్కడ నుంచి పోటీ చేయడానికి). నేను అన్ని సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్నాను. ఎలాంటి సవాళ్లకు నేనెప్పుడూ భయపడలేదు. ఈ ఛాలెంజ్‌ను కూడా స్వీకరిస్తున్నాను' అని చిరాగ్ పాశ్వాన్ మీడియాతో అన్నారు. హాజీపూర్ నియోజకవర్గం నుండి తన సొంత బాబాయిపై పోటీ చేయడంపై పాశ్వాన్ మాట్లాడుతూ "ఇది నాకు రాజకీయ ఎంపిక కానే కాదు. ఇది నా కుటుంబానికి కూడా ఇబ్బందికరమే. ఇటువంటి నిర్ణయాలు రాజకీయ పార్టీలుగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుల మనోభావాలు పరిగణనలోకి తీసుకుని తీసుకోవాలి. కుటుంబం నుండి విడిపోవాలనే నిర్ణయం ముందుగా ఆయనే (పశుపతి పరాస్) తీసుకున్నారు" అని పేర్కొన్నారు. బిహార్‌లో రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో తమ పార్టీకి ఎన్‌డీఏ సీట్లు నిరాకరించడంతో రాష్ట్రీయ లోక్ జనశక్తి పార్టీ అధ్యక్షుడు పశుపతి కుమార్ పరాస్ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేశారు. "నేను (లోక్‌సభ ఎన్నికల్లో) హాజీపూర్ నుండి పోటీ చేస్తాను. మా సిట్టింగ్ ఎంపీలందరూ వారి వారి నియోజకవర్గాల నుండి పోటీ చేస్తారు. ఇది మా పార్టీ నిర్ణయం" అని పరాస్ అన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల కోసం బిహార్‌లో సీట్ల పంపకాన్ని ఎన్‌డీఏ ప్రకటించింది. బీజేపీ 17 స్థానాల్లో, జేడీయూ 16 స్థానాల్లో పోటీ చేయనున్నట్లు పేర్కొంది. జితన్ రామ్ మాంఝీ నేతృత్వంలోని హిందుస్థానీ ఆవామ్ మోర్చా రాష్ట్రీయ లోక్ సమతా పార్టీ (ఆర్ఎల్ఎస్పీ) ఒక్కో స్థానంలో పోటీ చేయనుంది. లోక్ జనశక్తి పార్టీ (రామ్ విలాస్) ఐదు స్థానాల్లో పోటీ చేస్తోంది.



# చైనానే మిత్రదేశంగా అప్పుడు అందరూ నమ్మేవారు

చైనా విషయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ పలుమార్లు హెచ్చరించినా నాటి ప్రధాని జవహర్ లాల్ పట్టించుకోలేదని, ఆయన ఉదాసీన వైఖరితో వ్యవహరించేవారని కేంద్ర విదేశాంగ మంత్రి జైశంకర్ విమర్శించారు. బుధవారం ఓ జాతీయ వార్తా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... చైనా విషయంలో నెహ్రూ అవలంబించిన విదేశాంగ విధానం బుడగతో సమానమన్నారు. ఆయనకు అమెరికా అంటే కోపమని, అందుకే భారత్‌కు చైనా గొప్ప మిత్రదేశంగా చెప్పేవారని, అప్పట్లో అందరూ దానినే నమ్మినట్లు చెప్పారు. ఇప్పటికీ కొంతమంది ఇదే మాట చెబుతున్నారని ఎద్దేవా చేశారు. భారత్‌కు స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత పాకిస్థాన్, చైనా వ్యవహారాలపై అప్పటి మంత్రులు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆందోళన వ్యక్తం చేశారన్నారు. అయినా నెహ్రూ పట్టించుకోలేదని ఆరోపించారు. హిమాలయాల మీదుగా ఆక్రమణకు ప్రయత్నిస్తారని అనుకోవడం లేదని చెప్పారని తెలిపారు. కానీ 1962లోనే చైనా అలాంటి దుశ్చర్యకు పాల్పడిందని గుర్తు చేశారు. 1950లలో భారత్‌కు అమెరికా దూరం కావడానికి చైనాయే కారణమన్నారు. ఈ అంశంపై నాటి న్యాయ శాఖ మంత్రి అంబేడ్కర్ కూడా నెహ్రూను ప్రశ్నించారన్నారు. ఈ విషయాలు ఇప్పటి తరానికి తెలియవని... నెహ్రూ విదేశాంగ విధానాలనే తర్వాతి తరం పాలకులు అనుసరిస్తూ వచ్చారని పేర్కొన్నారు. అందుకు భిన్నంగా వ్యవహరిస్తే అదో తప్పుగా ప్రచారం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నెహ్రూ కాలం చాలా గొప్పది అనే భావన నుంచి బయటపడాలన్నారు.



## రోడ్డు వేయకపోతే ఓట్లు వేయమంతే!

# వీవీఐపీ సీట్‌లో ఓ విలేజ్ నిరసన

సాధారణంగా ప్రజలు ఓట్లు వేసి ప్రజా ప్రతినిధులను ఎన్నుకుని వారి ద్వారా తమ సమస్యలు పరిష్కరించుకుంటూరు. కానీ ప్రజాప్రతినిధులు, అధికారులు తమ సమస్యలు పట్టించుకోకపోతే విసిగిపోయిన ప్రజలు ఎన్నికలే అదనుగా నిరసనకు దిగుతున్నారు. తమ సమస్యలు పరిష్కరిస్తేనే ఓట్లు వేస్తామని భీష్మిస్తున్నారు. ఎన్నికలు ఎప్పుడొచ్చినా ఎక్కడో చోట ఇలాంటి నిరసనల గురించి వింటుంటాం. అలాంటిదే ఇప్పుడు ఉత్తర ప్రదేశ్ అమేథీ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. ఇంకొన్ని రోజుల్లో లోక్‌సభ సార్వత్రిక ఎన్నికలు జరగనున్న క్రమంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అమేథీ లోక్‌సభ నియోజకవర్గంలోని జామో బ్లాక్ పరిధిలోని పురే అల్పి తివారీ అనే కుగ్రామం ప్రజలు తమ గ్రామానికి రోడ్డు వేయాలని నిరసనకు దిగారు. గ్రామం వెలుపల స్థానికులు నినాదాలు చేస్తూ వచ్చే ఎన్నికలను బహిష్కరిస్తామని హెచ్చరిస్తూ రోడ్డు వేయకపోతే ఓట్లు వేయబోమని బ్యానర్‌ను ఏర్పాటు చేశారు. వీవీఐపీ నియోజకవర్గంగా పరిగణించే అమేథీ.. 2019లో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ గెలిచే వరకు నెహ్రూ-గాంధీ కుటుంబం ప్రాతినిధ్యం వహించింది. గ్రామస్తుల నిరసన గురించి సమాచారం అందిందని తదుపరి విచారణ తర్వాత సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తామని గౌరీగంజ్ ఎస్‌డీఎం దిగ్విజయ్ సింగ్ వెల్లడించినట్లు వార్తా సంస్థ పీటీఐ నివేదించింది. ఆ కుగ్రామానికి చెందిన ఓంప్రకాష్ ఓఝా అనే వ్యక్తి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'(ట్విటర్) ద్వారా తమ గ్రామ దుస్థతిని తెలియజేశారు. గ్రామాన్ని సమీప ప్రాంతాలకు కలుపుతున్న ఏడు చిన్న అస్తవ్యస్తమైన రోడ్లు ఉన్నప్పటికీ సరైన రోడ్లు లేకపోవడాన్ని ఎత్తిచూపారు. గ్రామానికి సరైన రోడ్డు లేకపోవటంతో గ్రామానికి చెందిన యువతీయువకుల వివాహాలు వేరే చోట చేయాల్సి వస్తోందని, వర్షం పడితే బైక్‌లు కదిలే పరిస్థితి ఉండదని వాపోయాడు.




# రైల్ టికెట్ ధర తక్కువే.. ఆదాయం రూ.లక్షల కోట్లు..

దేశంలో రైల్వే అతిపెద్ద రవాణ వ్యవస్థగా చలామణి అవుతోంది. ప్రతిరోజు లక్షలాది మంది రైళ్లల్లో ప్రయాణిస్తున్నారు. అందులో ఛార్జీలు తక్కువ ఉండటంతో సామాన్య జనాలు కూడా రైలు ప్రయాణం వైపే మొగ్గు చూపుతున్నారు. తక్కువ ఛార్జీలు వసూలు చేస్తూ రైల్వేశాఖ లక్షల కోట్లు ఆర్జిస్తోంది. అయితే దాదాపు 15 లక్షల మంది పనిచేస్తున్న ఈ సంస్థ టికెట్ ఛార్జీలపైనే ఆధారపడి ఇంతపెద్ద నెట్‌వర్క్‌ను ఎలా నిర్వహిస్తుంది..? అంతమంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికి తగినంత ఆదాయం ఎక్కడి నుంచి వస్తుందనే అనుమానం రాకమానదు.. కేవలం టికెట్ల ద్వారా వచ్చే ఆదాయమే కాకుండా చాలా మార్గాల్లో రైల్వేశాఖ డబ్బు సమకూర్చుకుంటోంది. అందుకు సంబంధించిన విషయాలు తెలుసుకుందాం. ట్రెయిన్‌లో ఎక్కడికైనా ప్రయాణాలు ప్లాన్ చేసుకున్నప్పుడు రిజర్వేషన్ లభిస్తుందో లేదోనని ముందుగానే ఐఆర్‌సీటీసీలో లేదా రైల్వే స్టేషన్ టికెట్ కౌంటర్లలో టికెట్లను బుక్ చేస్తుంటారు. పెరుగుతున్న టెక్నాలజీ కారణంగా ప్రస్తుతం దాదాపు అందరూ ఆన్‌లైన్ ద్వారానే బుక్ చేస్తున్నారు. వేసవి సెలవులు, రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు, పండుగ సీజన్లలో రైలు టికెట్లు దొరకడం చాలా కష్టం. అందుకే అడ్వాన్స్‌గా రిజర్వేషన్ చేస్తుంటారు. బుక్ చేసుకున్న తర్వాత ఏవైనా మార్పులు ఉంటే రైల్ టికెట్లను రద్దు చేస్తుంటారు. ఒకసారి టికెట్ క్యాన్సిల్ చేస్తే మనం ముందుగా చెల్లించిన మొత్తం తిరిగిరాదు. అందులో క్యాన్సలేషన్ ఛార్జీలు, ఇతరత్రా ఛార్జీల పేరిట రైల్వేశాఖ అదనపు భారాన్ని విధిస్తోంది. దాంతోపాటు బుక్ చేసుకున్న సమయంలో టికెట్ బుక్ కాకుండా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండి, చివరి సమయం వరకు టికెట్ కన్ఫర్మ్ కాకపోయినా ఛార్జీలు విధిస్తుంటారు. అలా వెయిటింగ్ లిస్ట్‌లో ఉండి క్యాన్సిల్ అయిన టికెట్ల ద్వారా రైల్వేశాఖకు 2021-24(జనవరి వరకు) మధ్యకాలంలో ఏకంగా రూ.1,229.85 కోట్లు సమకూరినట్లు తెలిసింది.




ఖజానాలో ఇలా తేరగా వచ్చిచేరే ఆదాయంతోపాటు రైల్వే వివిధ మార్గాల్లో డబ్బు సంపాదిస్తోంది. అందులో కొన్నింటి గురించి తెలుసుకుందాం. అద్దెలు: రైల్వేశాఖ కొన్ని ప్రముఖ నగరాల్లో వాణిజ్యభవనాలు నిర్మించి, వాటిని ఇతర ?ప్రైవేట్ వ్యక్తులు, సంస్థలకు అద్దెకు ఇస్తుంది. దాంతో ఆదాయం సమకూర్చుకుంటోంది.

**టోల్‌లు:** క్లిష్టమైన మార్గాల్లో బ్రిడ్జులు ఏర్పాటు చేయడం వంటి రవాణా సౌకర్యాన్ని కల్పిస్తూ అక్కడి ప్రయాణికుల ద్వారా టోల్ ఆదాయాన్ని పొందుతుంది.

కేటరింగ్ సేవలు: ఇందులో రెండు మార్గాల ద్వారా రైల్వేకు ఆదాయం సమకూరుతుంది. ఒకటి ఆన్‌లైన్ కేటరింగ్, రెండోది ఆఫ్‌లైన్ కేటరింగ్. ఆన్‌లైన్ కేటరింగ్ జొమాటో, స్విగ్గీ వంటి ఆన్‌లైన్ ఫుడ్ డెలివరి సంస్థలతో జతకూడి రైళ్లలోని ప్రయాణికులకు సేవలిందిస్తూ ఆదాయం సమకూర్చుకుంటుంది. ఒకవేళ ప్రయాణికులు ఆర్డర్ క్యాన్సిల్ చేస్తే పర్సంటేజ్ ప్రకారం ఫుడ్ డెలివరీ సంస్థకు కొంత, రైల్వేశాఖకు కొంతమేర ఛార్జీల రూపంలో డబ్బు వెళ్తుంది. ఇక ఆఫ??లైన్‌లో.. నిత్యం రైల్ కాంపార్ట్‌మెంట్‌లో నేరుగా ప్రయాణికులకు వాటర్ బాటిళ్లు, స్నాక్స్, ఫుడ్.. అమ్ముతూ డబ్బు సంపాదిస్తోంది.

క్లెయిమ్ చేయని వస్తువుల అమ్మకం: కొన్నిసార్లు గూడ్స్ రైళ్లలో రవాణా అయిన వస్తువులు స్టోర్‌రూమ్‌ల్లో చాలాఏళ్లపాటు అలాగే ఉండిపోతాయి. వాటికి సంబంధించిన న్యాయపరమైన నిర్ణయాలు తీసుకుని వేలం వేయడమో లేదా ఇతర మార్గాల ద్వారా వాటిని విక్రయించి సొమ్ముచేసుకుంటారు.

తుక్కుగా మార్చి ఆదాయం: రైల్వే విభాగంలో నిత్యం వినియోగిస్తున్న వస్తువులు, కాలం చెల్లిన ఇనుప వస్తువులను తుక్కుగా మార్చి ఇతర కంపెనీలకు బిడ్డింగ్ ద్వారా కట్టబెట్టి ఆదాయం ఆర్జిస్తారు. స్టాక్‌మార్కెట్‌లో ఆర్‌వీఎన్ఎల్, ఇర్కాన్, ఐఆర్ఎఫ్‌సీ వంటి ఇతర కంపెనీల్లో పెట్టుబడులు పెట్టడంతో డివిడెండ్ల రూపంలో ఆదాయం సంపాదిస్తోంది.

రాయితీ మాఫీ: కరోనా వైరస్ విజృంభించడంతో వయోవృద్ధులు సహా ప్రయాణికులకు ఇచ్చే పలు రాయితీలను భారతీయ రైల్వే నిలిపివేసింది. వారి నుంచి పూర్తిస్థాయి ఛార్జీలను వసూలు చేసింది. ఇలా వయోవృద్ధులకు నిలిపివేసిన రాయితీ కారణంగా రైల్వే దాదాపు రూ.1500 కోట్ల అదనపు ఆదాయాన్ని పొందినట్లు తేలింది.

## కాంగ్రెస్‌లో చేరిన బీఎస్పీ సస్పెండెడ్ ఎంపీ



లక్నో : పార్లమెంట్ ఎన్నికల వేళ పలువురు కీలక నేతలు, ఎంపీలు, మాజీ ఎంపీలు పార్టీలు మారుతూ రాజకీయ వేడిని పెంచుకుతున్నాయి. తాజాగా సస్పెండెడ్ బీఎస్పీ ఎంపీ డానిష్ అలీ కాంగ్రెస్ పార్టీ చేరారు. ఐదు రోజుల కింద డానిష్ అలీ కాంగ్రెస్ సీనియర్ నేత సోనియా గాంధీని కలిసి ఆమె ఆశీర్వాదం తీసుకున్న విషయం తెలిసిందే. అయితే ఆరోజు నుంచే ఆయన కాంగ్రెస్ పార్టీలో చేరతారని ఊహాగానాలు ఉచ్చాయి. అనుకున్నట్టుగానే ఆయన బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇక.. ఆయన అమ్రోహా లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ తరఫున బరిలోకి దిగుతారని వార్తలు వచ్చాయి. అయితే ఈ స్థానాన్ని కాంగ్రెస్ పార్టీ సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నుంచి సీట్ల పంపణీలో పొందినట్లు తెలుస్తోంది. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ యాత్రలో డానిష్ అలీ జనవరిలో మణిపూర్‌లో పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...' ఈ సందర్భంగా నాకు చాలా ముఖ్యమైంది. ఇక్కడ రావటంతో నా మనసు కుదుటపడింది. నాకు రెండు మార్గాలు ఉన్నాయి. నాలో మార్పు లేకుండా దళితులు, వెనబడిన, గిరిజన, మైనార్టీలు, పేదల దోపిడీని విస్మరించడం. లేదా.. దేశంలో భయం, ద్వేషం, దోపిడడీ, విభజన వాతావరణానికి వ్యతిరేకంగా ప్రచారం ప్రారంభించటం' అని డానిష్ అన్నారు. మరోవైపు.. 'కాంగ్రెస్ నేతలతో సన్నిహతంగా ఉంటున్నారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. పార్టీలో చేరే సమయంలో ఇచ్చిన హామీలు మరచిపోయారు. ఆ కారణంగా డానిష్ అలీని సస్పెండ్ చేస్తున్నాం' బీఎస్పీ గతేడాది ఆయన సస్పెన్షన్‌పై వివరణ ఇచ్చింది. డానిష్ అలీపై బీఎస్సీ పార్టీ ఎంపీ రమేష్ బిధూరి చేసిన అనుచిత వ్యాఖ్యలు చేసిన సమయంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ.. అలీకి మద్దతుగా నిలిచిన విషయం తెలిసిందే.

## క్నోలో మే 17 వరకు 144 సెక్షన్..




ఉత్తరప్రదేశ్‌లోని యోగి ఆదిత్యనాథ్ ప్రభుత్వం రాష్ట్ర రాజధాని లక్నోలో మే 17వ తేదీ వరకు 144 సెక్షన్ విధించింది. రాబోయే లోక్‌సభ ఎన్నికలు, హెూలీ, రంజాన్‌తో పాటు ఇతర మతపరమైన పండుగల దృష్ట్యా లక్నోలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు నగర పోలీస్ అధికారి ఉపేంద్ర కుమార్ అగర్వాల్ వెల్లడించారు. ఇక లక్నో లోక్‌సభ నియోజకవర్గానికి ఐదో దశలో మే 20న ఎన్నికలు జరగనున్నాయి. మొత్తంగా లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్ 19, 26 తేదీలతో పాటు మే 7, 13, 20, 25 తేదీలలో, జూన్ 1వ తారీఖున ఇలా ఏడు దశల్లో జరుగుతాయి. ఓట్ల లెక్కింపు జూన్ 4వ తేదీన ఉంటుంది. ఇక పోలీసుల నిషేధాజ్ఞల ప్రకారం, ఐదుగురి కంటే ఎక్కువ మంది ఒకచోట చేరకూడదు. పాదయాత్రలు నిర్వహించడం, బాణసంచా కాల్చడం, లౌడ్ స్పీకర్లు, మ్యూజిక్ బ్యాండ్‌లను వినియోగించడం వంటివి చేయకూడదు. అలాగే ముందస్తు అనుమతి లేకుండా సామాజిక కార్యక్రమాలు, నిరసనలు, నిరాహార దీక్షలు చేపట్టడంపై నిషేధం ఉంటుంది. ఇదిలాఉంటే.. లక్నోలో సమాజ్‌వాదీ పార్టీ అభ్యర్థి రవిదాస్ మెహ్రొత్రాపై అధికార బీజేపీ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌ను బరిలోకి దింపుతోంది. ఇక రాజ్‌నాథ్ సింగ్ 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో లక్నో నుంచి గెలిచారు. కాగా, 1991 నుంచి లక్నో స్థానం బీజేపీకి కంచుకోటగా ఉన్న విషయం విదితమే.

## 'ఫ్లై91' విమానయాన సంస్థ బంపరాఫర్..



'ఫ్లై91' అనే కొత్త దేశీయ విమానయాన సంస్థ ఇటీవల గోవా కేంద్రంగా తన వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా సోమవారం గోవా నుంచి బెంగళూరుకు విమాన సర్వీసులను ప్రారంభించింది. ఈ విమాన టికెట్ ధర కేవలం రూ. 1991 (అన్నీ చార్జీలు కలుపుకొని) మాత్రమే. అలాగే బెంగళూరు నుంచి సింధుదుర్గ్‌కు కూడా ఇదే రోజు విమాన సర్వీసును ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక మంగళవారం హైదరాబాద్ నుంచి గోవాకు 'ఫ్లై91' మరో విమాన సర్వీసును ప్రారంభించింది. ఈ విమాన సర్వీస్ టికెట్ ధర కూడా రూ. 1991 గానే నిర్ణయించింది. అంతేగాక హైదరాబాద్ నుంచి సింధుదుర్గ్, గోవాకు వారానికి రెండు విమాన సర్వీసులు నడపనున్నట్లు ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ మనోజ్ చాకో వెల్లడించారు. ఇంకా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుతం సోమ, శుక్ర, శనివారాల్లో గోవా నుంచి బెంగళూరు మధ్య విమాన సర్వీసులు నడుస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత ఏప్రిల్ నాటికి అగట్టి, జల్గావ్, పుణే వంటి నగరాలకు విమాన సర్వీసులు ప్రారంభిస్తామని అన్నారు. అందరికీ విమానయాన సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతోనే ఇలా తక్కువ ధరకు విమాన సర్వీసులు నడిపిస్తున్నట్లు సీఈఓ వెల్లడించారు. దేశంలో ఇంతకుముందు ఎవ్వరూ అమలు చేయని తక్కువ ధరలకు ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చడానికి తాము సిద్ధంగా ఉన్నామని మనోజ్ చాకో చెప్పుకొచ్చారు.

## అమెరికాలో హైదరాబాద్ విద్యార్థి అదృశ్యం...



హైదరాబాద్‌కు చెందిన 25 ఏళ్ల విద్యార్థి అమెరికాలో మార్చి 7వ తేదీ నుంచి కనిపించకుండా పోయాడు. అయితే కిడ్నాపర్ల నుంచి తమకు ఫోన్ కాల్ వచ్చిందని హైదరాబాద్‌లోని సదరు విద్యార్థి కుటుంబసభ్యులు చెబుతున్నారు. భాగ్యనగరానికి చెందిన అబ్దుల్ క్లీవ్‌ల్యాండ్స్‌లో ఐటీలో మాస్టర్ డిగ్రీ చదువుతున్నాడు. అయితే అతను మార్చి 7 నుంచి కనిపించడం లేదు. దీంతో 8వ తేదీన అమెరికాలోని అబ్దుల్ బంధువులు, సన్నిహితులు క్లీవ్‌ల్యాండ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అతని కోసం పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేశారు. తన కొడుకు మిస్ అయిన వారం తర్వాత గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు కాల్ వచ్చిందని అహ్మద్ తండ్రి సలీమ్ తెలిపారు. తాము అబ్దుల్‌ను కిడ్నాప్ చేశామని, అతనిని సురక్షితంగా వదిలిపెట్టాలంటే తమకు 1,200 డాలర్లు ఇవ్వాలని ఆ ముఠా డిమాండ్ చేసినట్లు చెప్పారు. తాము అడిగిన మొత్తం ఇవ్వకుంటే అబ్దుల్ కిడ్నీని అమ్మేస్తామని హెచ్చరించారని వాపోయారు. అబ్దుల్‌ను గుర్తించడంలో సహాయం కోరుతూ అతని కుటుంబం మార్చి 18న షికాగోలోని భారత కాన్సులేట్‌ను సంప్రదించింది. ప్రస్తుతం క్లీవ్‌ల్యాండ్ పోలీసులు అబ్దుల్ మిస్సింగ్ కేసును దర్యాప్తు చేస్తున్నారు. అబ్దుల్ తల్లి ఇండియా టుడే టీవీతో మాట్లాడుతూ... మార్చి 7న చివరిసారి తన కొడుకుతో మాట్లాడానని, ఆ తర్వాత నుంచి ఎలాంటి ఫోన్ కాల్ లేదన్నారు. తన కొడుకు ఎక్కడున్నాడో పోలీసులు దర్యాప్తు చేయాలని, ఈ విషయంలో కేంద్రం జోక్యం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ గవర్నర్‌గా సీపీ రాధాకృష్ణన్ ప్రమాణం

-మొదటి పేజి తరువాయి

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము... తెలంగాణకు గవర్నర్‌గా సీపీరాధాకృష్ణన్‌ను నియమించారు. ఆయన పుదుచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా వ్యవహరించనున్నారు.తమిళిసై ఇటీవల తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. దీంతో రాష్ట్రపత్రి ద్రౌపదిముర్ము ఆయనను నూతన ఇంఛార్జి గవర్నర్‌గా నియమించారు. ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్తో రాధాకృష్ణన్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేకంగా భేటీ అయ్యారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అంశాలు, రాష్ట్రస్థితిగతులపై నూతన గవర్నర్ రాధాకృష్ణన్‌కు సీఎం రేవంత్ వివరించారు.కాగా రాధాకృష్ణన్ తమిళనాడు బీజేపీలో సీనియర్ నేత. గతంలో ఆ రాష్ట్రానికి బీజేపీ చీఫ్‌గా, కేరళ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జిగా పలు కీలకపదవుల్లో పనిచేశారు. తమిళనాడులోని కోయంబత్తూరు లోక్‌సభ స్థానం నుంచి బీజేపీ తరపున పోటీ చేసి 2 సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 2023 ఫిబ్రవరి 18 నుంచి ఆయన ఝార్ఖండ్ గవర్నర్‌గా బాధ్యతలునిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఝార్ఖంగ్‌తోపాటు తెలంగాణ ఇంఛార్జి గవర్నర్‌గా, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గానూ ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ రెండు చోట్లా పూర్తిస్థాయి గవర్నర్లను నియమించేంత వరకూ సీపీ రాధాకృష్ణన్ బాధ్యతలు నిర్వర్తిస్తారని మంగళవారం (మార్చి 20) రాష్ట్రపతి కార్యాలయం నుంచి ప్రకటన వెలువడింది. కాగా తెలంగాణకు గవర్నర్లుగా పనిచేసిన ఇఅఒ నరసింహన్, తమిళిసై సౌందరరాజన్‌తో పాటు సీపీ రాధాకృష్ణన్ ఈ ముగ్గురూ తమిళనాడుకు చెందిన వారే కావడం విశేష




# విలీనమే... లక్ష్యం

-మొదటి పేజి తరువాయి

దయాకర్ కాంగ్రెస్ గూటికి చేరారు. ని చేవెళ్ల ఎంపీ రంజిత్‌రెడ్డి, గ్రేటర్ హైదరాబాద్‌లో బలమైన బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్యే దానం నాగేందర్‌లు కాంగ్రెస్ కండువా కప్పుకోవడంతో ఈ చేరికలు ఊపందుకున్నాయి. ఇదే ఊపులో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఎమ్మెల్యేలు వరదలా వస్తారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఎన్నికలలోపు అందరూ చేరడం పూర్తి కాగానే, గ్రేటర్ నుంచి ఒకరిద్దరికి మంత్రి పదవులు కూడా ఇస్తారనే టాక్ నడుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రమంతటా కాంగ్రెస్ గాలి వీచినా, గ్రేటర్ హైదరాబాద్‌లో మాత్రం కాంగ్రెస్‌కు ఎదురు గాలి వీచింది. ఈ లోటు పూడ్చుకునేందుకు చాలా కాలంగా కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నది. రాష్ట్రంలో 14 సీట్లు గెలువాలనే ఎన్నికల వ్యూహంలో భాగంగానే కాంగ్రెస్ నాలుగు నియోజకవర్గాలకే అభ్యర్థులను ప్రకటించింది. మిగతా 13 నియోజకవర్గాలకు అభ్యర్థులను ప్రకటించకుండా వ్యూహాత్మకంగా ఆపింది. ఇతర పార్టీల నుంచి బలమైన నేతలు వచ్చే అవకాశం ఉండటంతో వారి కోసమే టికెట్లను ఆపిందని ఆ వర్గాలు అంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 26 మంది ఎమ్మెల్యేలు కలిసి కట్టుగా బీఆర్ఎస్ ఎల్పీని సీఎల్పీలో విలీనం చేస్తారనే టాక్ వైరల్ అవుతున్నది. అయితే కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న వారు అసంతృప్తికి గురి కాకుండా కాంగ్రెస్ ముందుస్తు చర్యలు చేపట్టింది. అందులో భాగంగానే 37 కార్పొరేషన్లకు చైర్మెన్లను ప్రకటించి జాతరను తలపించింది. అసెంబ్లీ ఎన్నికల సమ యంలో టికెట్ దక్కని నాయకులకు, అనుబంధ సంఘాల నాయకులకు చైర్మెన్ పదవులిచ్చి అసంతృప్తిని చల్లారించింది. త్వరలోనే మరికొంత మందికి కార్పొరేషన్ పదవులు ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రకటించిన అభ్యర్థుల్లో కూడా చాలా మంది నాయకులు కాంగ్రెస్ వైపు చూస్తున్నారు. చెవెళ్ల నుంచి రంజిత్‌రెడ్డిని ప్రకటించినప్పటికీ ఆయన కాంగ్రెస్‌లో చేరారంటే బీఆర్ఎస్ పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. బీజేపీ 15 పార్లమెంటు నియోజక వర్గాలకు అభ్యర్థులను ప్రకటించింది. మరో రెండింటికి ప్రకటించాల్సి ఉన్నది. ఈ క్రమంలో సీటు దక్కని బీజేపీ ఎంపీ సోయంబాపూ రావు కూడా కాంగ్రెస్‌లో చేరే అవకాశం ఉన్నదని పార్టీ నేతలు చెబుతున్నారు. ఎన్నికల దగ్గర పడే కొద్దీ ఈ చేరికలు మరింత ఊపందుకునేలా కాంగ్రెస్ పార్టీ వ్యూహత్మంగా ముందుకు సాగుతున్నది. రాష్ట్రంలో పవర్‌లోకి వచ్చిన తర్వాత ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ, ముందుకు సాగాలని గతంలో కాంగ్రెస్ నిర్ణయం తీసుకున్నది. ఇతర పార్టీ పేరుతో గెలిచిన వారిని పార్టీలో చేర్చుకోవద్దని తొలుత సూత్రపాయ నిబంధనను పెట్టుకున్నది. ప్రజలు ఇచ్చిన ఫలితాలతోనే ప్రభుత్వాన్ని నడిపించాలని భావించింది. మేలో పార్లమెంట్ ఎన్నికలు జరగనుండటంతో అన్ని పార్టీలు ఎన్నికల ప్రచారానికి రెడీ అవుతున్నాయి. ఇదే టైమ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోతుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పదే పదే ప్రచారం చేస్తున్నారు. దీంతో ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకొని అధికార పార్టీ.. విషయాన్ని ఢిల్లీలోని హైకమాండ్‌కు వివరించింది. పలు దఫాలుగా చర్చలు జరిగిన తర్వాత జాయినింగ్స్‌పై దృష్టి పెట్టాలని ఏఐసీసీ నుంచి రాష్ట్ర పార్టీకి ఆదేశాలు అందాయి. సీఎం, మంత్రులు కూడా ఏకాభిప్రాయానికి వచ్చి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. దీంతోనే పార్టీలో చేరికల గేట్లు తెరిచామని సీఎం సైతం వెల్లడించారు.గతంలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకున్నట్లే, ఇప్పుడు కాంగ్రెస్ సైతం అదే విధానాన్ని అవలంభించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. రాజకీయ మనుగడ కోసం చేరికలు తప్పవంటూ పార్టీ నేతలు చెబుతున్నారు. బీఆర్ఎస్ ఎల్పీ విలీనం కోసం 26 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరే వరకు అధికార పార్టీ రాజకీయ వ్యూహాన్ని అమలు చేయనున్నది. గతంలో తమ పార్టీ తరఫున ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిని బీఆర్ఎస్ చేర్చుకున్నదని సీఎల్పీని విలీనం చేసుకున్నదని కాంగ్రెస్ నేతలు గుర్తుచేస్తున్నారు. ఇప్పుడు తాము సైతం అలాగే చేస్తామని కాంగ్రెస్ కీలక నేతల బలంగా చెబుతున్నారు. ఇదే జరిగితే బీఆర్ఎస్ తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది.



# ప్రణీత్ రావు పిటిషన్.. తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు



**హైదరాబాద్:** ట్యాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు బుధవారం విచారణ జరిపింది. ప్రణీత్ రావు పిటిషన్‌పై వాదనలు ముగిసిన అనంతరం తీర్పును హైకోర్టు రిజర్వ్ చేసింది. అయితే హైకోర్టు ఆదేశాల మేరకు విచారణ సందర్భంగా వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్ శోభన్ హాజరయ్యారు. హైకోర్టులో ప్రణీత్ రావు తరపు న్యాయవాది గంద్ర మోహన్ రావు వాదనలు వినిపించారు. 'ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రణీత్ రావును అక్రమంగా అరెస్ట్ చేశారు. నాంపల్లి కోర్టు వాస్తవ అంశాలను పరిగణలోకి తీసుకోకుండా పోలీస్ కస్టడీకి అనుమతి ఇచ్చింది. నిబంధనలకు విరుద్ధంగా పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారిస్తున్నారు. ఉదయం 8 గంటల నుండి రాత్రి 8 వరకు విచారిస్తున్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరగాలి. కానీ అలా జరగడం లేదు. ప్రణీత్ రావుకు ప్రతి రోజు మెడికల్ చెక్‌అప్ చేయించాలి. కస్టడీలో దర్యాప్తు విషయాలు మీడియాకు చెపుతున్నారు.కస్టడీ ఇప్పటికే నాలుగు రోజులు అయ్యింది. పోలీస్ స్టేషన్‌లో నిద్ర పోవడానికి ఎలాంటి సౌకర్యాలు లేవు'అని న్యాయవాది గం?ద్ర మోహన్‌రావు కోర్టు దృష్టికి తీసుకువచ్చారు.

అనంతరం ప్రభుత్వం తరపు న్యాయవాది కోర్టుకు వాదనలు వినిపించారు. '24 గంటలు ప్రణీత్ రావు ను పోలీస్ కస్టడీ లోకి నాంపల్లి కోర్టు అనుమతి ఇచ్చింది. పోలీస్ స్టేషన్ లో అన్ని సౌకర్యాలు ఉన్నాయి. మీడియా కు ఎలాంటి లీకులు ఇవ్వడం లేదు. ప్రణీత్ రావు అరెస్ట్ 13 మార్చిన మాత్రమే డీసీపీ ప్రెస్‌నోట్ ఇచ్చాడు. పోలీస్ అధికారులు మీడియాకు లీకులు ఇస్తారని చెప్పడం సరైంది కాదు. జూబ్లీహిల్స్ ఏసీపీ ఈ కేసులో ఐవో అధికారిగా ఉన్నారు. బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో విచారణ చేస్తున్నాం. అడిషనల్ ఎస్పీ రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు అయ్యింది. అడిషనల్ ఎస్పీ రమేష్ ఎక్కడ కూడా ఈ కేసులో జోక్యం చేసుకోలేదు. ప్రణీత్ రావు బంధువులు అనుదీప్ అతని కౌన్సిల్ వాసుదేవన్ రోజు కలుస్తున్నారు. ఇంకా మూడు రోజులు ప్రణీత్ రావు పోలీస్ కస్టడీ ఉంది. దర్యాప్తు దశలో ఉన్న కేసులో ఇప్పుడు పిటిషన్ వేయ్యడం కరెక్ట్ కాదు. ప్రణీత్ రావు వేసిన పిటిషన్‌ను కొట్టివేయాలి'అని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. ఇరువురి వాదనలు విన్న తెలంగాణ హైకోర్టు పిటిషన్‌పై తీర్పును రిజర్వ్ చేసినట్లు పేర్కొంది. ట్యాపింగ్ కేసు నిందితుడు ప్రణీత్‌రావు.. కస్టడీ విషయంలో సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ పాటించడం లేదని.. కస్టడీ ముగిసిన వెంటనే జైలుకు తరలించేలా ఆదేశాలివ్వాలని తెలంగాణ హైకోర్టులో పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. అలాగే.. తనకు సరైన సదుపాయాలు కల్పించడం లేదంటూ పిటిషన్‌లో ఆరోపించారు.

## తన ఫోన్ కాల్ రికార్డ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపిస్తున్నారు



తన ఫోన్ కాల్‌ను రికార్డ్ చేసి ప్రతిపక్ష ఎమ్మెల్యేకు పంపిస్తున్నారంటూ హన్మకొండ ఆర్డీవోపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారికి తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం ఫిర్యాదు చేశారు. తన ఫోన్ కాల్‌ను రికార్డ్ చేసి ఇతరులకు పంపిస్తున్న సదరు ఆర్డీవోపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. బుధవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో కరవు వచ్చిందని బీఆర్ఎస్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. వారు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని విమర్శించారు. పంట నష్టంపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ఉచిత బస్సులలో ఇప్పటి వరకు 30 కోట్ల మంది మహిళలు ప్రయాణం చేశారని తెలిపారు. కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ లోక్ సభ స్థానాల్లో టఫ్ నడుస్తోందన్నారు. బండి సంజయ్‌ని బీజేపీ అధ్యక్ష పదవి నుంచి ఎందుకు తొలగించారో చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ అవినీతిపరుడని తెలంగాణ రాష్ట్రం కోడై కూస్తోందని.. దానికి ఆయన సమాధానం చెప్పాలన్నారు. కిషన్ రెడ్డిని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడిగా కేసీఆర్ అపాయింట్ చేయించారని ఆరోపించారు. ఆ విషయం కూడా బండి సంజయ్ చెప్పాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ సిట్టింగ్ ఎంపీగా ఉండి ఎమ్మెల్యేగా ఓడిపోయారని విమర్శించారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్, బండి సంజయ్‌లు ఇద్దరూ లోపాయకారీగా మిత్రులని తీవ్ర ఆరోపణలు చేశారు.

## బీజేపీలో చేరిన తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్

**తమిళనాడు పార్టీ అధ్యక్షుడు అన్నామలై సమక్షంలో కమలం కండువా కప్పుకున్న తమిళిసై**

**తిరిగి బీజేపీలో చేరడంపై వామపక్షాలు, డీఎంకే నాయకుల విమర్శలు**

**ఉన్నత పదవులు నిర్వహించి, తిరిగి ప్రజాసేవలోకి రావడం కేవలం బీజేపీలోనే సాధ్యమని అన్నామలై కౌంటర్**

**ఇతర పార్టీలలోని నాయకులు ఉన్నత పదవుల్లోనే ఎల్లకాలం కొనసాగాలనుకుంటారని విమర్శ**



తెలంగాణ మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ బుధవారం బీజేపీలో చేరారు. ఆ పార్టీ తమిళనాడు అధ్యక్షుడు కె.అన్నామలై సమక్షంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. తమిళిసై అంతకుముందు బీజేపీ నాయకురాలు. ఆమె తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా కూడా పని చేశారు. ఆ తర్వాత 2019లో తెలంగాణ గవర్నర్‌గా వచ్చారు. అయితే లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో తమిళనాడు నుంచి పోటీ చేసేందుకు ఆమె తెలంగాణ గవర్నర్ పదవికి, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి రాజీనామా చేశారు. గవర్నర్ పదవికి రాజీనామా చేసిన తర్వాత తిరిగి బీజేపీలో చేరడంపై వామపక్ష పార్టీలు, డీఎంకే విమర్శలు గుప్పించాయి. వారి విమర్శలకు అన్నామలై గట్టి కౌంటర్ ఇచ్చారు. ఉన్నత పదవులలో ఉండి... పదవీ విరమణ తర్వాత సాధారణ పౌరుడిలా ప్రజాసేవలో తరించడం కేవలం బీజేపీలో మాత్రమే సాధ్యమని చురక అంటించారు. ఇతర రాజకీయ పార్టీల్లో ఉన్నత పదవులు అస్సలు వదులుకోరని... ఎందుకంటే వారికి రాజకీయాలు అంటే కేవలం ఉన్నత పదవులు మాత్రమేనని విమర్శించారు. తమిళిసై సౌందరరాజన్ గవర్నర్‌గా బాగా పని చేశారని... ఆ పదవికి రాజీనామా చేసి తిరిగి రాజకీయాల్లోకి వచ్చి సేవ చేయాలనుకోవడం ఆమెకు ప్రజల మీద ఉన్న ప్రేమను తెలియజేస్తోందన్నారు. అదే సమయంలో ఆమె మళ్లీ బీజేపీలో చేరడం ద్వారా పార్టీ పట్ల ఆమె నిబద్ధతను తెలియజేస్తోందన్నారు. మోదీ మూడోసారి ప్రధానిగా అయ్యేందుకు దోహదపడాలని ఆమె భావిస్తున్నారన్నారు.

## సచివాలయంలోకి పబ్లిక్‌కు నో ఎంట్రీ!

-మొదటి పేజి తరువాయి



బ్రేక్ పడినట్లైంది. పెండింగ్ సమస్యలపై అధికారులను మాత్రమే కలిసేందుకు సచివాలయంలోకి ప్రజలను అనుమతి ఇస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సమస్యలు చెప్పుకునేందుకు సెక్రటేరియట్‌కు రద్దీ పెరిగిన విషయం తెలిసిందే. అయితే కోడ్ అమల్లోకి రాగానే సచివాలయంలోకి వెళ్లే పబ్లిక్‌కు తెలంగాణ సర్కార్ ఆంక్షలు విధించింది.

## రైతులంటే.. మీకు ఎందుకింత చిన్నచూపు?

-మొదటి పేజి తరువాయి

అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు సీఎం రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. పంటలు ఎండుతున్నా పట్టించుకోలేదని.. వడగళ్లు ముంచెత్తినా కన్నెత్తి చూడటం లేదని ఎక్స్ వేదికగా విమర్శలు గుప్పించారాయన. "ఢిల్లీ పెద్దల చుట్టూ ప్రదక్షిణలు తప్ప.. గల్లీలో రైతుల కన్నీళ్లు కనిపించవా? వాళ్ల ఆర్తనాదాలు వినిపించవా? ఎన్నికల గోల తప్ప.. ఎన్నో కష్టాలు పడుతున్న శ్రామికులపై కనికరం లేదా? సీట్లు, ఓట్ల పంచాయితీ తప్ప.. అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా? ప్రజాపాలన అంటే 24/7 ఫక్తు రాజకీయమేనా? పార్టీ ఫిరాయింపులపై ఉన్న దృష్టి.. పంటనష్టంపై లేదెందుకు? దెబ్బతిన్న పంటలను పరిశీలించే తీరిక లేదా? హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొడుతున్న మీకు.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? ఇంతకాలం పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదు. ఇప్పుడు నష్టపోయిన పంటలకు పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా? అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుంది" అని కేటీఆర్ పేర్కొన్నారు. హైకమాండ్ చుట్టూ చక్కర్లు కొట్టీ కొట్టీ.. రైతుల సమస్యలు వినే ఓపిక లేదా? అని ఎద్దేవా చేశారు. ఇంతకాలం.. పచ్చని పైర్లు ఎండుతున్నా.. సాగునీరు ఇవ్వడం చేతకాలేదని మండిపడ్డారు. ఇప్పుడు.. నష్టపోయిన పంటలకు.. పరిహారం ఇవ్వాలన్న మనసు రావడం లేదా..? అని ప్రశ్నించారు. గుర్తు పెట్టుకోండి..!! ఎద్దు ఏడిచిన వ్యవసాయం... రైతు ఏడ్చిన రాజ్యం బాగుండదని హెచ్చరించారు. అన్నదాతలకు జరుగుతున్న అన్యాయంపై.. భారత రైతు సమితి.. పోరాడుతూనే ఉంటుందని తెలిపారు. జై కిసాన్... జై తెలంగాణ అని ముగించారు.

## లిక్కర్ కేసులో బోయినపల్లి అభిషేక్‌కు బెయిల్

**ఢిల్లీ:** లిక్కర్ స్కామ్‌లో నిందితుడిగా ఉన్న బోయినపల్లి అభిషేక్ రావుకు స్వల్ప ఊరట లభించింది. సుప్రీం కోర్టు బుధవారం అభిషేక్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అభిషేక్ భార్య అనారోగ్యంతో ఉందన్న కారణంగా ఐదు వారాల బెయిల్‌ను మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది. అభిషేక్‌ను హైదరాబాద్‌కు వెళ్లేందుకు అనుమతించిన సుప్రీం కోర్టు.. పాస్‌పోర్టును సరెండర్ చేయాలని.. ఆయన ఫోన్ నెంబర్ ఈడీ అధికారులకు ఇవ్వాలని, అలాగే ఆయన భార్యకు హైదరాబాద్‌లోనే చికిత్స అందించాలని షరతులు విధించింది. అలాగే మిగిలిన బెయిల్ నిబంధనలను ట్రయల్ కోర్టు తన ఉత్తర్వుల్లో పేర్కొంటుందని తెలిపింది. ఈ సందర్భంగా.. ట్రయల్ కోర్టు విచారణపై సుప్రీం కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈడీ కేసుల్లో ట్రయల్స్ జాప్యంపై సుప్రీం కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ట్రయల్స్ జాప్యం జరిగితే నిందితులు నెలల తరబడి జైల్లోనే ఉండాల్సి వస్తుంది కదా? అని ప్రశ్నించింది. అనంతరం ఈ పిటిషన్‌పై తదుపరి విచారణను ఏప్రిల్ 29వ తేదీకి వాయిదా వేసింది. లిక్కర్ స్కామ్‌లో 2022 అక్టోబర్‌లో అభిషేక్‌ను సీబీఐ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే.

## సంపాదకీయం

# అటవీ సంరక్షణ సామాజిక బాధ్యత

ప్రపంచ అటవీ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 21 న నిర్వహించ బడుతుంది. 2012 లో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం ప్రకటించినప్పటి నుండి, ప్రపంచ దేశాలు అన్ని రకాల చెట్లు అడవుల ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నాయి. 2012, నవంబరు 28న యునెస్కో వారిచే తీర్మానించబడిన ప్రపంచ అటవీ దినోత్సవం, 2013 మార్చి 21న తొలిసారిగా నిర్వహించ బడింది. మానవుల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక మరియు పర్యావరణ అభివృద్ధికి అడవులు ఎంతో అవసరమని తెల్పడం ప్రపంచ అటవీ దినోత్సవ ముఖ్య ఉద్దేశ్యం. ప్రస్తుత, ముందు తరాల వారికి అడవుల ప్రాముఖ్యత, ప్రయోజనాలను తెలియ జేయడం కోసం ఈ దినోత్సవం రోజున వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తారు. మానవాళి మనుగడకు అడవులు సోపానాలు. మన జీవావరణ సంపదలు. ఇవి అనేక జీవరాసులకు ఆవాసాలు. పర్యావరణ సమతుల్యానికి పట్టు కొమ్మలు. నదీనదాలకు వర్షాధారాలు. అడవులు మూలికా ఔషధాలకు నిలయాలు. జీవకోటికి ప్రాణ వాయువును అందించడం లోనూ, భూమి కోతను నివారించి భూసారాన్ని పరిరక్షించడం లోనూ ఇవి కీలకపాత్ర పోషిస్తాయి. అందుకే వృక్షో రక్షిత రక్షితః అన్నారు. వృక్షాలను మనం రక్షిస్తే, అవి మనల్ని రక్షిస్తాయి. రిజర్వు అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వుంటాయి. మానవుల, పశువుల సంచారానికి మరియు కలప కొరకు చెట్లును నరకడం ఈ అడవులలో నిషేధం. భారత దేశంలో ఈ అడవులు 40.1 మిలియన్ హెక్టార్లు అనగా 53% వరకు విస్తరించి వున్నాయి. రక్షిత అడవులు: ఇవి ప్రభుత్వం పరిరక్షణలో వున్నప్పటికీ మానవులు, పశువులు సంచారానికి అనుమతి వుంది. అయితే ఈ అడవులకు ఎటువంటి నష్టాన్ని కలుగ చేయకూడదు. భారత దేశంలో ఈ అడవులు 21.5 మిలియన్ హెక్టార్లు అనగా 29% వరకు విస్తరించి వున్నాయి. కేటాయించని అడవులు: ఇవి చెట్లు నరకడానికి, మరియు పశువుల సంచారానికి ఎటువంటి నియమ నిర్బంధాలు లేవు. భారత దేశంలో ఈ అడవులు 13.1 మిలియన్ హెక్టార్లు అనగా 18% మేరకు విస్తరించి వున్నాయి. అడవులు ప్రపంచంలో 4.057 మిలియన్ హెక్టార్ల భూభాగంలో విస్తరించి వున్నాయి. ప్రపంచ అటవీ విస్తీర్ణత లో భారత దేశంలో అటవీ విస్తీర్ణత 1.85% వుంది. అంటే 2% కూడా లేదు. తలసరి అటవీ విస్తీర్ణత 0.05 హెక్టార్లు మాత్రమే వుంది. 2003 ఇండియన్ సెట్ ఫారెస్టు రిపోర్టు ప్రకారం 69.79 మిలియన్ హెక్టార్ల అడవులు భారత దేశ భూభాగంలో విస్తరించి వున్నాయి. ఇది దేశ భౌగోళిక విస్తరణలో 21.23%గా వుంది. ఈ నివేదిక 2013 ప్రకారం అవిభక్త ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 34.572 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉన్నాయి. రాష్ట్ర భూభాగంలో 22.64% కలిగి వున్నాయి. దేశ అటవీ విస్తీర్ణత ప్రకారం ఆంధ్ర రాష్ట్రం 9వ స్ధానాన్ని కలిగి వుంది. ఇక తెలంగాణ రాష్ట్రంలో 29.242 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అడవులు విస్తరించి ఉండేవి. రాష్ట్ర భూభాగంలో 25.46% మేరకు విస్తరించి ఉండేవి. కానీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ఖమ్మం జిల్లాలోని 327 ముంపు గ్రామాలను ఆంధ్రప్రదేశ్‌లో కలపడం వల్ల రాష్ట్ర అడవుల విస్తీర్ణం 26,903.70 చ.కి.మీ.కు తగ్గింది. ఇది రాష్ట్ర వైశాల్యంలో 23.99 శాతం. దేశ అటవీ విస్తీర్ణతలో 4.22% వరకు విస్తరించి, తెలంగాణ 12వ స్ధానాన్ని కలిగి వుంది. ఈ సర్వే ప్రకారం భారత దేశంలో అడవులు ఎక్కువగా వున్న రాష్ట్రలలో మధ్య ప్రదేశ్ మ్నొదటి స్ధానాన్ని రెండవ స్ధానాన్ని అరుణాచల ప్రదేశ్ మూడవ స్ధానాన్ని ఛత్తీస్ గడ్ రాష్ట్రాలు వరుస స్ధానాల్లో వున్నాయి. అత్యధిక అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాల్లో మ్నొదటి స్ధానంలో నికోబార్ రెండవ స్ధానంలో దాద్రా నగర్ హవేలి వున్నాయి. భారత దేశంలో అత్యధిక శాతం అడవులు కలిగిన రాష్ట్రాలు మిజోరం మ్నొదటి స్ధానంలో అరుణాచల ప్రదేశ్ రెండవ స్ధానంలో వున్నాయి. దేశంలో అత్య అల్ప శాతం అడవులు కలిగిన రాష్ట్రలు వరుసగా హర్యానా మ్నొదటి స్ధానంలో పంజాబ్ రెండో స్ధానంలో బీహార్ మూడో స్ధానంలో వున్నాయి. అత్యఅల్ప శాతం అడవులు కలిగిన కేంద్ర పాలిత ప్రాంతాలు వరుసగా పుదుచ్చేరి మ్నొదటి స్ధానంలో ఢిల్లీ రెండవ స్ధానంలో వున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఏటా లక్షా డబ్బై వేల ఎకరాల అడవులు అంతరిస్తున్నట్లు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. చెట్లును నరికివేసి వాటి నుంచి వచ్చే కలపను ఇంధనంగా వాడటం, పశువుల పచ్చిక బయళ్ళుగా మార్చడం, వంట చెరకు, గృహ నిర్మాణాలు, గృహోపకరణాలకు ఉపయో గించడం, పెరుగుతున్న ప్రపంచ జనాభా అవసరాలను తీర్చడానికి జనావాసాలుగా మార్చడం వంటి చర్యలను అటవీ నిర్మూలనకు కారణాలు. అలాగే అడవుల్లో సంభవిస్తున్న అగ్ని ప్రమాదాలతో విలువైన జాతుల అటవీ సంపదకు నష్టం వాటిల్లుతోంది. భారీ వృక్షాలు, అడవి జంతువులతో పాటు ఆయుర్వేద గుణాలున్న విలువైన మూలికా వృక్షాలు, మొక్కలకు చేటు కలుగుతోంది. సమస్త జీవకోటికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అడవులే ఆధారం. అయితే, ప్రస్తుతం అంతరించి పోతున్న అడవులు జీవ వైవిధ్యానికి గొడ్డలి పెట్టుగా మారాయి. ఒకవైపు అక్రమార్కుల చేతిలో పడి అడవులు చిక్కిపోతుంటే, మరోవైపు మానవ తప్పిదాలు అటవీ సంపదకు చేటు చేస్తున్నాయి. వేసవిలో ఏటా అగ్ని ప్రమాదాలకు వృక్ష సంపద ఆహుతవుతోంది. పెరుగుతున్న జనాభా తమ అవ సరాలకు మించి అడవులను నరికివేస్తున్న వైనం. దీంతో ఉష్ణోగ్రతలు పెరిగి జల, వాయు కాలుష్యాలు అధికమై సమస్త జీవరాసుల మనుగడకు ముప్పు వాటిల్లే ప్రమాదముంది. అటవీ నిర్మూలన జరిగిన ప్రదేశాల్లో భూమి కోతకు గురవుతుంది. బంజరు భూమిగా రూపాంతరం చెందుతుంది. వైల్డ్ లైఫ్ యాక్ట్ ప్రకారం భూభాగంలో 33 శాతం అడవులు ఉండాలి. ప్రస్తుతం 24.12 శాతం మాత్రమే ఉన్నాయి. ఇది చాలా విచారించదగ్గ విషయం. అంతరించి పోతున్న వాటిని కాపాడు కోవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. అడవుల రక్షణ బాధ్యత అందరిది.

# ఓటు వేసే యువతే కీలకం




ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 దాకా ఏడు విడతల్లో జరగనున్న పోలింగ్‌లో పాల్గొనే 'తొలిసారి ఓటు వేసే ఓటర్లు' కీలకం కానున్నారు. ఓటు వేయనున్న మొత్తం ఓటర్ల సంఖ్య 97.8 కోట్లు. కాగా అందులో కొత్త ఓటర్లే 1.90 కోట్లు ఉన్నట్టు లెక్కలు చెబుతున్నాయి. దీనిని బట్టి చూస్తే తొలిసారి ఓటు వేసే యువ భారతం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేయనున్నారా అనిపిస్తుంది. తొలిసారి ఓటు హక్కు పొందిన యువత తమ ఓట్లను సద్వినియోగం చేసుకొని, ఉత్తమ నాయకులను పార్లమెంటుకు ఎన్నుకొని 18వ లోక్‌సభకు పంపించడం ద్వారా తమ కోరికలు, ఆశయాలు నెరవేర్చే నాయకులను ఎన్నుకొగలిగితే ప్రపంచంలో గొప్ప ప్రజాస్వామ్య దేశంగా నిలువవచ్చు. 25 ఏండ్ల లోపు వయస్సు కలిగిన జనాభా 60% ఉన్న మన దేశంలో యువ ప్రభంజనం కొనసాగవచ్చు. దేశ యువత ప్రజాస్వామ్య పరిరక్షకులుగా, దేశోద్ధారకులుగా నిలబడగలిగితే దేశంలోని ప్రధాన సమస్యలన్నింటికీ సమాధానాలు దొరుకుతాయని నమ్మవచ్చు. దేశంలో ఉన్న 97.8 కోట్ల ఓటర్లలో 49.72 కోట్ల మంది ఓటర్లు పురుషులు, 47.1 కోట్లు మంది మహిళలు నమోదు అయ్యారు. 1.89 కోట్ల మంది తొలిసారి ఓటర్లుగా 18- 19 ఏళ్ల వయసు గల ఓటర్లు 85 లక్షలుగా మిగిలిన వారు ఇతర వయసు గల వారు ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 2019 లోక్‌సభ ఎన్నికల సమయంలో 91.2 కోట్ల మంది ఓటర్లు ఉండగా, 61.5 కోట్ల మంది అంటే 67.4% ఓటు హక్కు వినియోగించు కున్నారు. ఈసారి ఓటు హక్కు వినియోగించుకునే వారి శాతం పెంచడానికి ఇసి ఎన్నో రకాల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వయో వృద్ధులు, వికలాంగులు ఓటు వేయడానికి పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల కమిషన్ వారి ఓటు వినియోగం కోసం తమ ఉద్యోగులను ఇంటి వద్దకే పంపించే చర్యల వల్ల పోలింగ్ శాతం పెరగవచ్చు. సాధారణంగా యువతలో తమ భవిష్యత్తు అవసరాల పట్ల స్పష్టత, ఆలోచించి ఓట్లు వేయడం, ఇతర ఓటర్లను అధికంగా ప్రభావితం చేయడం, గళమెత్తి నినదించడం, ప్రచారంలో దూసుకుపోవడం లాంటి వాటి వల్ల తొలిసారి ఓటు వేయనున్న యువతను దృష్టిలో పెట్టుకొని అభ్యర్థు లు ప్రత్యేక ప్రణాళికలు, తమ మేనిఫెస్టోలో ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికల విశ్లేషణ ప్రకారం ఓటు హక్కు వినియోగించుకోవడంలో పురుషుల కన్నా మహిళలు, గిరిజనులు, వికలాంగులు, వృద్ధులు ముందంజలో ఉండడం గమనించిన నాయకులు ఇలాంటి ఓటర్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టనున్నారు. పట్టణ ఓటర్ల కంటే గ్రామీణ భారతంలో ఉన్న ఓటర్లు అధిక శాతం ఓటు హక్కును వినియోగించుకొన్నారని గణాంకాలు తెలియచేస్తున్నాయి. 1989లో జరిగిన 61వ రాజ్యాంగ చట్ట సవరణ ఆధారంగా ఓటు హక్కు వయస్సు 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించడం వల్ల యువతకు పరిపక్వ ఆలోచనలు, స్వతంత్రంగా సరైన నిర్ణయాలు తీసుకునే జ్ఞానం వస్తుందని నమ్మకంతో తగ్గించినట్లు భావించవచ్చు. కాబట్టి వారిని పోలింగ్ బూత్‌కు రప్పించడానికి, మంచి నాయకుడిని ఎన్నుకొనేలా ప్రోత్సహించడానికి భారత ఎన్నికల కమిషన్ వినూత్న అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, ఓటు ప్రాధాన్యతను వివరించడం, ప్రతి ఒక్కరూ వేటు వేసేలా ప్రోత్సహించేలా వివిధ కార్యక్రమాలు చేపట్టింది. కళాశాల యువతకు అవగాహన కల్పించడం, ఓటర్లుగా నమోదు చేయించడం, సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పించడం ఇంకా కొనసాగుతూనే ఉంది. ఓటర్ల నమోదును ఉద్యమంగా చేపట్టి అర్హులైన యువతకు ఓటు హక్కు కల్పించే ప్రయత్నాలు చేశారు. ఇంతటి ప్రాధాన్యత పొందిన యువత నూరు శాతం ఓటు హక్కును వినియోగించుకొని భావిభారత నిర్మాణానికి సహకరిస్తారని ఆశిద్దాం.

# తెలుగు తనానికి నిర్వచనం



అచ్చ తెలుగు మాటలతో అందమైన పద్యాలు అల్లగలిగిన ఆధునిక కవుల్లో ఆయనను మించిన వారు లేరంటె అతిశయోక్తి కాదు. కవిగా, పండితుడిగా, తనకు తానే తీర్చిదిద్దుకొన్న ప్రతిభాశాలి ఆయన. భాషాపరంగా ఆయన సంప్రదాయ బద్ధుడైనా భావనా పరంగా ఆధునికులు. అచ్చమైన గాంధేయవాది. తెలుగుదనం మూర్తీభవించిన, తెలుగు భాషానురక్తి కలిగిన జాతీయోద్యమ కవి. ఆయనే అభినవ తిక్కన బిరుదాంకితుడు తుమ్మల సీతారామ మూర్తి. సౌమ్యశీలి, నిరాడంబరుడు, గాంధేయ వాది, తెలుగు రైతుబిడ్డ, ఆధునిక పద్య కవుల్లో అన్నింటా ముందుండి తెలుగు భాషానురక్తి కలిగిన మహా కవి. తుమ్మల సీతారామమూర్తి 1901 డిసెంబర్ 25 న గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలంలోని కావూరు గ్రామంలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు చెంచమాంబ, నారయ్య. తాడేపల్లి వెంకటప్పయ్య శాస్త్రి, దువ్వూరి వెంకటరమణ శాస్త్రి వంటి ప్రముఖుల వద్ద విద్యనభ్యసించారు. "మహాత్ముని ఆస్థానకవి" అని కట్టమంచి రామలింగారెడ్డితో పలికించుకున్న తుమ్మల, ఆత్మకథ, మహాత్మ కథ వంటి ఆదర్శ ప్రౌఢ కావ్యాలు, ఆత్మార్పణము, రాష్ట్ర గానము, ఉదయ గానము, పఱిగ పంట, పైర పంట, శబల, సమదర్శి, నా కథలు వంటి సామాజిక కవిత్వాన్ని అందించారు.

1930లో ఆయన ఆంధ్ర విశ్వ విద్యాలయము నుండి ప్రథమ శ్రేణిలో ఉభయ భాషా ప్రవీణ పట్టాను అందుకున్నారు. చదువు పూర్తయ్యాక, తన స్వగ్రామం కావూరు లోని తిలక్ జాతీయ పాఠశాలలో 1924 నుండి 1929 వరకు ఉపాధ్యాయుడిగా పని చేసారు. 1930 నుండి 1957 వరకు గుంటూరు జిల్లా బోర్డులోని దుగ్గిరాల, బాపట్ల, నిడుబ్రోలు, అప్పికట్ల ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా పనిచేసారు. 1920 - 1930 మధ్య కాలంలో కాంగ్రెసులో చేరి స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నారు. 1922లో జైలుశిక్ష అనుభవించారు. 1928లో తుమ్మల 'ఆత్మార్పణము' అనే కావ్యాన్ని రచించారు. 1938 లో 'సోదరా లెమ్ము, నీ హక్కులందు కొమ్ము' అని ఆంధ్ర రాష్ట్ర సిద్ధి కోసం తన 'రాష్ట్ర గానం' ద్వారా తెలుగువారిని వెన్ను తట్టి లేపారు. తెలుగువారి పూర్వవైభవాన్ని ఎలుగెత్తి చాటి ప్రత్యేక రాష్ట్ర సాధనకు ప్రబోధించారు. 1840లో ధర్మజ్యోతి అనే ఒక గాథను,1943లో 'పఱిగి పంట', 1950లో గాంధీజీ ఆత్మకథకు పద్య అనువాదమైన 'ఆత్మకథ'ను రచించారు. 1953లో 'ఉదయగానం' గావించారు. 1955లో 'శబిల' అనే ఖండ కావ్యాల సంపుటిని వెలువ రించారు. తెలుగు సాహిత్య సరస్వతికి శిరోభూషణమైన 'సంక్రాంతి తలపులు' ఈ సంపుటి లోనివే. 1957లో 'గీతాధర్మము' పేరుతో భగవద్గీతకు అనువాదం చేశారు. భర్తృహరి నీతి శతకాన్ని 'తెలుగు నీతి' పేరుతో తెనిగించారు. 'సర్వోదయ' సిద్ధాంతాన్ని విశదీకరిస్తూ 1960లో 'సర్వోదయ గానం' చేశారు. 1963లో తన అభిరుచులు, ఆదర్శాలు, అనుభవాలు వెల్లడి చేస్తూ 'నేను' అనే కావ్యాన్ని,1964లో 'పైరపంట', 1967లో ఆదర్శ ప్రాయులైన కొందరు త్యాగ ధనుల గుణగణాలను విశదీకరిస్తూ 'సమదర్శి' రచించారు. తుమ్మల కవిత్వంలో గ్రామీణ జీవిత, ఆంధ్రత్వ, భారతీయత్వ, విశ్వమానవత్వ లక్షణాలుంటాయి. ఆయనది ప్రధానంగా ధర్మ ప్రబోధనాత్మక కవిత్వం. తాను తెలుగు వాడననే అభిమానం ఆయనలో ఎక్కువ. తెలుగు జాతి, తెలుగు భాష, తెలుగు చరిత్ర, తెలుగు సంస్కృతి అంటే పులకించి పోయేవారాయన. కాల్పనిక వాదం, మానవీయత, దేశభక్తి అనే మూడు ప్రధాన అంశాలతో సీతారామ మూర్తి గారు తన రచనలను కొనసాగించారు. అనేక నాటకాలు, హరికథలు కూడా రచించారు. తెలుగు భాషా సాహిత్యాలకు ఆయన చేసిన సేవలను కీర్తిస్తూ, ఘన సన్మానం చేసి 'అభినవ తిక్కన' అనే బిరుదును ఇస్తే, వినయ పూర్వకంగా, తాను తిక్కన అంత ఘనుణ్ణి కాదని, 'తెలుగు భాషకు సేవకుడను' అనే అర్థం వచ్చేలా 'తెనుగు లెంక' అని పేరు పెట్టుకున్న మహాకవి తుమ్మల సీతారామమూర్తి చౌదరి. రైతు జీవితానికి కావ్య గౌరవం కల్పించి, తెలుగు నుడికారానికి ప్రాణంపోసి, తెనుగు దనానికి నిర్వచనంగా నిలిచిన తుమ్మలను కొంగర జగ్గయ్య 'కళా తపస్వి'గా సంభావించారు. ఒకనాడు వెండి తెర నాయకుడైన చిత్తూరు నాగయ్యకు తుమ్మల అభిమాన కవి.

1949 నిడుబ్రోలులో - గజారోహణము, గండ పెండేరము, కనకాభిషేకము, సువర్ణ కంకణము, 1960లో అఖిల భారత తెలుగు రచయితల మహాసభ సత్కారము, 1967లో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యత్వ ప్రదానము, 1969లో కేంద్ర సాహిత్య అకాడమీ బహు మానముబీ 1969లో ఆంధ్ర విశ్వ విద్యాలయము "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కారము, 1984 మద్రాసులో శ్రీ ఎల్. వి. రామయ్య చారిటీస్ జాతీయకవి అవార్డు, 1985 లో నాగార్జున విశ్వ విద్యాలయం నాగార్జున విశ్వ విద్యాలయము "డాక్టర్ ఆఫ్ లెటర్స్" (డి.లిట్) బిరుదుతో సత్కారము పొందారు. నాటి యువ కవులను ఉద్దేశించి...వచనము గేయము ఆధారముగా చేసుకొని యువ కవులు వ్యవహారిక భాషలో కవిత్వము వ్రాయుచున్నారు. వీరిలో శ్రీశ్రీ వంటి సిద్ధహస్తులు కొందరున్నారు. భాషా మార్గము ఏదైనను రచయిత లోతుగా సాహిత్య కృషి చేసినపుడే పది కాలాల పాటు అది చరిత్రలో నిలుచును. మా తరం వారు చదివినంత గట్టిగా నేటి యువతరం కావ్య పఠనం చేయడం లేదు. పత్రికల నిండా ఏదో రాస్తున్నారు.' అని తుమ్మల వ్యక్త పరిచిన అభిప్రాయం నేటికీ అక్షరాలా వాస్తవమని అనిపించక మానదు. 1990 మార్చి 21 న గుంటూరు జిల్లా బాపట్ల మండలంలోని అప్పికట్ల గ్రామాలో తుమ్మల సీతారామమూర్తి మరణించారు. ఇరవై నాలుగు వేల పద్యాలు వ్రాసినా, ఆయన సాహిత్యం నిరాదరణకు గురవడం శోచనీయం. విద్యార్థులకు పాఠ్యాంశంగా ఆయన రచనలు ఉండక పోవడం తెలుగు సాహిత్యాభిమానులకు బాధాకరం.

# అపార శక్తివంతం కవిత్వం

సున్నిత భావాలను మేల్కొలుపుతూ, మరో లోకంలో విహరింపజేసే విహంగ వాహనమే అసలైన కవిత్వం. కవిత్వ పంక్తులకు శక్తి అనంతం. వినసొంపైన పదాల కూర్పు, భావవ్యక్తీకరణ, వస్తు వైవిధ్యత, కల్పనా శక్తి, అనంత భావుకత, వాస్తవికతను తట్టిలేపే స్వభావం కవిత్వ లక్షణంగా వర్ణించబడుతున్నది. కవిత్వం వినని, తెలియని వ్యక్తులు ఉండరు. మనో కుంపటిలో విడుదలైన భావన, ఆవేశ శక్తికి అక్షర రూపం ఇవ్వడమే కవిత్వం. అసలైన కవిత్వం పుట్టగానే వికసించడం, పరిమళాలు పంచడం సహజంగా జరుగుతుంది. కాల ప్రవాహాలను దాటుతూ కలికాలం నిలిచి మనసులను గెలిచేదే అసలు సిసలైన కవిత్వం. సమస్యలకు సహానుభూతితో స్పందించడం, ఆవేదన తుఫానులో మునగడం, నిష్కర్షగా వేలెత్తి చూపడం, సరైన పరిష్కారాన్ని పదాల్లో నిక్షిప్తం చేస్తూ, మనసుకు హత్తుకునేలా ప్రేరణ కల్పించడం మంచి కవిత్వ లక్షణం. ఏ పక్షానికి చెందని వాడు, వాస్తవ (తటస్థ) బాటన నడిచే వాడు, పరిమితుల గోడలు కట్టని వాడు, పదాల్లో స్వార్థాన్ని దాచని వాడే అసలైన కవి. మానవీయతను నమ్మిన వాడు, సంఘ సంస్కరణకు పూనుకున్న వాడు, అపజయ గుండం లోంచి విజయ శిఖరాలకు దారి చూపే వాడు, మానసిక స్థితిని ఉవ్వెత్తున పెంచే వాడు, ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేర్చే అక్షర కవన సాగు ప్రయత్నం చేసే వాడు, నిరాశ నిండిన మనసులో ఆశల వెలుగులు నింపే విశ్వ మానవుడే నిజమైన కవి అనబడతాడు. ఏకాంతంలో తనను తాను దర్శించే వాడు, ప్రకృతిని ఆరాధించే వాడు, దుఃఖాన్ని అర్థం చేసుకున్న వాడు, సుఖ పరిధులు తెలిసిన వాడు, చంటి పిల్లాడిలా స్వచ్ఛ నవ్వును ధరించిన వాడి మనో కలంలోంచి జలాలు వారుతుంది అపురూప కవన ఝరి. ఇలాంటి లక్షణాలను ఒళ్లంతా, మనసంతా పూసుకున్న కవులు ప్రపంచవ్యాప్తంగా కోట్ల కొద్ది ఉన్నారు. కవికి భాషలో పట్టుతో పాటు, భావ ప్రకటనా సామర్థ్యమే అతి ముఖ్యం. నిద్రానమై ఉన్న మానవత్వాన్ని తట్టి లేపేదే అసలైన కవిత్వం అని తెలుసుకోవాలి. ఆత్మహత్య గూర్చి ఆలోచించే వాడికి బతుకు మీద ఆశను చిగురింపజేస్తూనే, ఓటమితో నీరసించిన వారికి గెలుపు రహస్యాలు నూరి పోయడం ఉత్తమ కవిత్వం అనిపించుకుంటుంది. 1999లో పారిస్‌లో నిర్వహించిన ఐరాస 30వ సర్వసభ్య సమావేశంలో యునెస్కో (యునైటెడ్ నేషన్స్ ఎడ్యుకేషనల్, సైంటిఫిక్, కల్చరల్ ఆర్గనైజేషన్) ప్రతిపాదించిన 'ప్రపంచ కవితా దినోత్సవం' ప్రతి ఏట 21 మార్చిన నిర్వహించబడుతున్నది. ప్రపంచ కవితా దినోత్సవం-2023 నినాదంగా 'ఎప్పుడూ కవిగా ఉండు, గద్యంలో కూడా(ఆల్వేస్ బి ఏ పోయట్, ఈవెన్ ఇన్ ప్రోజ్)' అనబడే అంశం తీసుకోబడింది. కవిత్వాన్ని చదవడం, అర్థం చేసుకోవడం, ప్రచురించడం, రాయడం, ప్రోత్సహించడం, బోధించడం లాంటి అంశాలను చర్చించడానికి ప్రపంచ కవితా దినోత్సవ వేదికలు దోహదపడుతున్నాయి. పాఠశాల స్థాయి నుంచే పిల్లలకు సాహిత్యం, కవిత్వం పట్ల అవగాహన కల్పించి, బాధ్యతగల పౌరులుగా ఎదిగేందుకు సహకరించాలి. విద్యార్థులకు కవితా పఠనం, రాయడంలో పోటీలు నిర్వహించడం, బహుమతులు అందించి ప్రోత్సహించడం సర్వదా జరగాలి. ఎందరో కవులు, అందరికీ వందనాలు. శ్రీనాథుడు, పోతన, విశ్వనాథ సత్యనారాయణ, నన్నయ, తిక్కన, ఎర్రన, దేవులపల్లి, తెనాలి రామకృష్ణుడు, తిరుపతి వేంకటకవులు, గిడుగు రామమూర్తి పంతులు, కందుకూరి వీరేశలింగం, గుర్రం జాషువా, శ్రీ శ్రీ, దాశరథి, ఆరుద్ర, శేషేంద్ర శర్మ, కాళోజీ, సినారె లాంటి మరెందరో మహాకవులు తెలుగు సాహిత్య సంపదను పరిపుష్టం చేశారు. కవి ప్రయోగించే పదాలు నిశ్శబ్దమైనవి, సరళమైనవే కావచ్చు, కాని అవి సృష్టించే ప్రతిధ్వని శబ్దం భూగోళాన్ని కదిలించాలి, సకారాత్మక ఉద్వేగాన్ని రగిలించాలి. కవి కాంచని చోటు లేదు, కవి ఆలోచనలకు పరిమితుల్లేవు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..


# లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండలం బాగాపూర్ శివారులో గల రాజ్యలక్ష్మి సహిత లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే జరిగే వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి, ఈనెల 22,23,24 తేదీలలో జరుగును అంగరంగ వైభవంగా జరగడానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు సిద్ధమయ్యాయి, మూడు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించి మూడవరోజు ఆదివారం 24వ తేదీ నాడు లక్ష్మీనారాయణ స్వామి వారికి  కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమము నిర్వహించ డం జరుగుతుంది. అనంతరం స్వామివారి పల్లకి సేవగా బాగపూర్ గ్రామంలోకి ఊరేగింపుగా స్వామివారిని ప్రధాన వీధులలో ఊరేగించడం జరుగుతుంది అనంతరం ఆలయం వద్ద స్వామి వారికి ఏకాంత సేవ నిర్వహించడం జరుగుతుంది. లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబు చేయడం జరిగింది.

**ఆలయ చరిత్ర......**

గుట్టపైన రాతి బండ పైన స్వామివారి శంకు చక్ర నామాలు పురాతన కాలంలో చెక్కబడినవి ఉన్నవి. పెద్ద పెద్ద మర్రి ఊడలతో కూడుకున్నటువంటి చెట్టు మధ్యలో ఆ రాతి పైన స్వామివారి శంకు చక్ర నామాలు గా వెలిసి ఉండడం జరిగింది. పురాతన కాలం నుండి వెలిసి ఉండడంతో గొర్రెలు కాసే కాపరిచే నామాలు ఉన్న విషయం చెప్పడంతో బాగాపూర్ గ్రామస్తులు ఆ నామాలను చూసి దర్శించి పూజలు చేస్తుండేవారు. కాలక్రమమైన నేలపాటి మాలకొండ



య్య కాంట్రాక్టర్ ద్వారా స్వామివారి ఆలయం నిర్మింపబడినది ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం అభివృద్ధి చెందడం జరిగింది. ఆలయం నిర్మించి నేటికి 12 సంవత్సరాలు ఆలయ అర్చకుడు పేరంబుదూరు నరసింహస్వామి కర కమలం చే ప్రతినిత్యం స్వామి వారిని పూజించడం సేవించడం దీప దీప నైవేద్యం  సమర్పించడం జరుగుతుంది. శంకు చక్ర నామాల తో వెలియడంతో నారాయణ గుట్టగా ప్రసిద్ధి చెందింది. లక్ష్మీనారాయణ స్వామి దేవాలయం లో తొలి ఏకాదశి ముక్కోటి ఏకాదశి, ఉగాది దసరా పండుగ రోజుల లో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుంది.

**ఆలయ విశిష్టత......**

లక్ష్మీనారాయణ స్వామి రాజ్య లక్ష్మి తో ఆలయంలో కొలువు



తీరని జరిగింది . ప్రతి శని సోమ గురువారాలు  పౌర్ణమి ఏకాదశి రోజులలో అలాగే పండగ పర్వదినాలలో ఆలయం సందడిగా మారడం జరుగుతుంది భక్తులు తాకిడితో కిక్కిరిసిపోతుంది. పరిపాలించే శ్రీమహావిష్ణువు కావడంతో కోరిన కోరికలు నెరవేరుతాయి అని భక్తుల దృఢనమ్మకం, పిల్లలు లేని వారికి పిల్లలు పెళ్లి కానీ అమ్మాయిలకు అబ్బాయిలకు పెళ్లిలు తొందరగా అవుతాయి, ఆరోగ్య సమస్యలు శని బాధలు తొందరగా స్వామివారి పూజించడంతో తొలగిపోతాయని భక్తుల దృఢ సంకల్పం. ఆలయ కమిటీ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రతి సంవత్సరం నిర్వహించి అన్న దాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. మూడు రోజులపాటు హెూమాలు సుదర్శన యాగము చండీయాగలు నిర్వహించడం జరుగుతుంది అలాగే గోపూజ తులసి పూజ నవగ్రహ పూజ నాగపూజ కార్యక్రమాల నిర్వహణ కూడా జరుగుతుంది

## 12 డీ ఫారం గురించి ఓటర్లకు అవగాహన కల్పించాలి

**తాసిల్దార్ మోతీరాం**



**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో బుధవారం బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్లకు పార్లమెంట్ ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. తహశీల్దార్ మోతిరామ్ మాట్లాడుతూ ఇంటి వద్ద నుంచే ఓటు వేసేందుకు వికలాంగులకు, 85 ఏళ్లు పైబడిన వారు 12 డీ ఫారం గురించి తెలపాలని సూచించారు. అనంతరం ఓటర్ నమోదులో సవరణ గురించి పలు విషయాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో డిటి రవీందర్ నాయక్, ఆర్ ఐ, బాలకిషన్ రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు

## అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేత



**వాస్తవ నేస్తం,కోదాడ:** బుధవారం తెల్లవారుజామున అక్రమంగా ఇసుకను ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కోదాడ మండలంలోని మంగలితండ గ్రామా శివారులో పాలేరు వాగు నుండి కోదాడ కు ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లు ను దొరకుంటం గ్రామా శివారులో పోలీసులు పట్టుకున్నారు. అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ రెడ్డి అన్నారు.

## మహాజన సభ విజయవంతం




**వాస్తవ నేస్తం,కోటగిరి:** మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం 88వ మహాజన సభను చైర్మన్ కూచి సిద్దు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ఏకకాలంలో రెండు లక్షల రుణ మాఫీ, ధ్యానం కొనుగలు కేంద్రం,రైతులకు 500 రూపాయలు బోనస్ ఇవ్వాలనే అంశాల పై తీర్మానం చేయడం జరిగిందని చైర్మన్ కూచి సిద్దు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బొట్టే గజేందర్,డైరెక్టర్లు, సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పార్వతి బ్యారేజ్ కింది భాగంలో గోదావరిలో ఇసుక దొంగలు

**పార్వతి బ్యారేజ్ చెక్ పోస్ట్ కేంద్రంగా అక్రమ ఇసుక రవాణా**

**మంథని :** పెద్దపల్లి  జిల్లా మంథని మండలం సిరిపురం సమీపంలో గోదావరి నదిపై నిర్మించిన పార్వతి బ్యారేజి గేట్ల కింది భాగంలోకి రాత్రిపూట ఇరిగేషన్ అధికారుల ఆఫీస్ ముందు ఉన్న చెక్ పోస్ట్ దాటి  ట్రాక్టర్లు వెళ్లి గోదావరినదిలో అక్రమంగా ఇసుకను తోడేస్తున్నారు. గోదావరినదిలోకి వెళ్లకుండా పార్వతి బ్యారేజ్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఇసుక అక్రమార్కులకు వరంగా మారింది. ట్రాక్టర్ల ద్వారా ఇసుకను సిరిపురం సమీపంలోరెండు వేరు వేరు ప్రాంతాల్లో డంపు చేసి, అక్కడి నుండి అర్ధరాత్రి లారీల ద్వారా హైదరాబాద్ కు తరలిస్తున్నట్లు సమాచారం. గుట్టు చప్పుడు కాకుండా అర్ధరాత్రి పూట జరుగుతున్న ఇసుక మాఫియా వెనకాల ఎవరైనాపెద్ద వాళ్ళు ఉన్నారా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి......

## రెండు రాష్ట్రాల్లో ఒకటే రోజు ఎన్నిక దొంగ ఓట్లకు చెక్..

**హైదరాబాద్ :** తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో ఒకే రోజు పోలింగ్ ఉంటుందని ఎన్నికల కమిషన్ వెల్లడించింది. దీంతో ఈ రెండు రాష్ట్రాలలో ఒకే విడత పోలింగ్ జరిగితే లాభం ఎవరికి, నష్టం ఎవరికి అన్న చర్చ రాజకీయ వర్గాలలోజోరుగా జరుగుతోంది. ఈ రెండు రాష్ట్రాలకు నాలుగవ విడతలో 2004 మే 13న పోలింగ్ జరుగుతుంది. ఏపీలో పార్లమెంటుతో పాటు అసెంబ్లీకి కూడా ఎన్నికలు జరుగుతున్నాయి. దీంతో ఈ రెండు రాష్ట్రాలలో ఒకేవిడత పోలింగ్‌పై చర్చ జరుగుతోంది. గతంలో తెలంగాణ, ఏపీలకు రెండు విడతలుగా పోలింగ్ జరిగేది. తెలంగాణ మొత్తం ఒక విడతలో, ఏపీ మొత్తం మరో విడతలో పోలింగ్ జరిగేది. దీంతో ఏపీ నుంచి హైదరాబాద్ చుట్టుపక్కల సెటిల్ అయిన వాళ్లు తెలంగాణ, ఏపీ రెండు చోట్ల ఓటు వేసేవారన్న ఆరోపణలు ఉన్నాయి.  వాస్తవంగా ఓటర్ ఐడీ కార్డుకు ఆధార్ అనుసంధానం చేస్తే డూప్లికేషన్ లేకుండా పోయేది.. కానీ ఆధార్ అనుసంధానంలేక పోవడంతో రెండు, మూడు చోట్ల ఓటరుగా నమోదు చేసుకున్న వాళ్లను ఎన్నికల కమిషన్ గుర్తించ లేక పోతున్నది. దీంతో అనేక మంది తాము పని చేసే చోట, తమ సొంత గ్రామం వద్ద ఇలా రెండు చోట్ల ఓటర్‌గానమోదు చేసుకుంటున్నారు. ఇలా ఓ టరుగా నమోదు చేసుకున్న చాలా మంది సెటిలర్లు రెండు విడతలుగా పోలింగ్ జరగడంతో రెండు చోట్ల ఓట్లు వేసేవారన్న సందేహాలున్నాయి.

# పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కృషి చేయాలి

**మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్**

**వాస్తవ నేస్తం,లోకేశ్వరం:** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెల్పించేలా నియోజకవర్గంలో ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ముథోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ్ రావు పటేల్ అన్నారు. బుధవారం బైంసాలోని ఆయన నివాసంలో లోకేశ్వరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం సుదర్శన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సోమ సుధీర్ రెడ్డి. ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లో చేరారు  గడ్చంద, భామ్ని, గ్రామాలకు చెందిన లిఫ్ట్ చైర్మన్ గంగా రావు, వైస్ చైర్మన్ గంగాధర్, లిఫ్ట్ మెంబర్స్ ప్యాట సంజీవ్, కుమ్మరి గంగన్న, బామ్ని విలాస్ తో దాదాపు 20 మంది వరకు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.సీనియర్  కొంత మంది సీనియర్ నాయకులు పార్టీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావు పటేల్ మాట్లాడుతూ.. ఆదిలాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్లమెంట్ సభ్యుడిని భారీ మెజార్టీతో గెలిపించి ముథోల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని



మండలాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విదంగా గ్రామంలో ఉన్న పేద మధ్య తరగతి ప్రజలకు కాంగ్రెస్ చేపట్టిన ప్రతి ఒక పథకాలను అందించేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఎన్నికలో ఇచ్చిన ఆరు గ్యారెంట్లను పక్కాగా అమలు చేసి, ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భోజన్న, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రిటర్న్ గిఫ్ట్

**వరంగల్ :** లంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి.. మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు బాటలో పయనిస్తున్నారా అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు. తెలంగాణ ఏర్పడిన తర్వాత 2014లో జరిగిన ఎన్నికల్లో నాటి టీఆర్ఎస్ 63 స్థానాల్లో గెలిచింది. కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యారు. అయితే మెజారిటీకి కొన్ని సీట్లే ఎక్కువ రావడం, ప్రతిపక్షాలు బలంగా ఉండడంతో కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ మొదలు పెట్టారు. టీడీపీ, కాంగ్రెస్ తోపాటు సీసీఐ ఎమ్మెల్యేను కూడా టీఆర్ఎస్‌లో చేర్చుకున్నారు. ప్రతిపక్షాలను బలహీన పర్చారు. నాడు ప్రభుత్వం బలంగా ఉండేందుకు అలా చేశారని అంతా భావించారు. 2018లో ముందస్తు ఎన్నికలకు వెళ్లిన కేసీఆర్ ఈసారి మంచి మెజారిటీ సాధించారు. 87 స్థానాల్లో టీఆర్ఎస్‌ను ప్రజలు గెలిపించారు. అయినా కేసీఆర్ ప్రతిపక్షం బలంగా ఉండొద్దని, తనను ప్రశ్నించే వాడు ఉండకూడదన్న భావనతో మరోమారు ఆపరేషన్ ఆకర్ష చేపట్టారు. కాంగ్రెస్ 19 స్థానాలు గెలవగా 12 మందిని లాక్కుని సీఎల్పీని టీఆర్ఎస్‌లో విలీనం చేసినట్లు ప్రకటించారు. దీనిపై ప్రజల్లో వ్యతిరేకత వ్యక్తమైంది. దళితుడు అయిన భట్టి విక్రమార్క ప్రతిపక్ష నేత కావడంతో కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా ఉండకూడదన్న కుట్రతో కేసీఆర్ ఇలా చేశారన్న విమర్శలు వచ్చాయి.2014, 2018లో కేసీఆర్ చేసిన విధంగానే ఇప్పుడు సీం రేవంత్‌రెడ్డి కూడా చేస్తున్నారు. మొన్నటి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 64 సీట్లు వచ్చాయి. మెజారిటీ మార్కుకన్నా 4 ఎక్కువ వర్చాయి. బీఆర్ఎస్‌కు 39, బీజేపీకి 8, ఎంఐఎంకు 7 స్థానాలు దక్కాయి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధికారం చేపట్టిన నాటి నుంచే ప్రతిపక్ష బీఆర్ఎస్ రేవంత్ సర్కార్ త్వరలో కూలిపోతుంది అని భయపెడుతోంది.



కేటీఆర్, హరీశ్‌రావు పదేపదే శాపనార్థాలు పెడుతున్నారు. బీజేపీ కూడా పార్లమెంటు ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడుతుందని పేర్కొంటోంది. దీంతో రేవంత్‌రెడ్డి బీఆర్ఎస్ నేతల మాటలను సీరియస్‌గా తీసుకున్నారు. తాను గేట్లు ఎత్తితే బీఆర్ఎస్‌లో కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు తప్ప ఎవరూ మిగలరని ప్రకటించారు. వంద రోజుల పాలన తర్వాత ఇక పీసీసీ చీఫ్‌గా తన రాజకీయం చూపిస్తానని తెలిపారు. రేవంత్‌రెడ్డి ఒక గేటు ఎత్తినట్లు ప్రకటించిన కాసేపటికే ఖైతరాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, చేవె ళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్‌రెడ్డి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. త్వరాలో మరో ఏడుగురు కాంగ్రెస్‌లో చేరతారని తెలుస్తోంది.గడిచిన మూడునెలలుగా 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశారు. దీంతో అప్పటి నుంచే వారు కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరుగు తోంది. అయితే దానంతో చేరికల ప్రక్రియ మొదలైంది. త్వరలో కొత్త ప్రభాకర్‌రెడ్డి, సునీత లక్ష్మారెడ్డి, తెల్లం వెంకటరావు, ప్రకాశ్‌గౌడ్, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, గూడెం మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు ఇప్పటికే రేవంత్‌తో భేటీ అయ్యారు. వీరి చేరికపై చర్చలు కూడా పూర్తయ్యాయని తెలుస్తోంది. చేరిక మాత్రమే మిగిలిందని తెలుస్తోంది. బీఆర్ఎస్ నేతలు తరచుగా రేవంత్ సర్కార్ పడిపోతుందని వ్యాఖ్యానిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు ఈ ప్రచారం ఎక్కువైంది. టిట్ ఫర్ టాట్ అన్నట్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చీల్చే ప్రక్రియ చేపట్టారు రేవంత్‌రెడ్డి. వీలైతే మెజారిటీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను చేర్చుకుని బీఆర్ఎస్‌కు ప్రతిపక్ష హోదా పోగొట్టాలన్న వ్యూహంతో సీఎం రేవంత్ ఉన్నట్లు తెలుస్తోందిదానం నాగేందర్ కాంగ్రె స్‌లో చేరడంతో బీఆర్ఎస్ అలర్ట్ అయింది. ఈ క్రమంలో సోమవారం స్పీకర్ కు ఫిర్యాదు చేయాలని నిర్ణయించింది. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని కోరనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ఎన్నిసార్లు ప్రయత్నించినా అనర్హత వేటు పడదని అందరికీ తెలుసు. ఎందుకంటే కేసీఆర్ హయాంలో జరిగిన ఫిరాయిం పులపై అనర్హత వేటుకు కాంగ్రెస్ ఎన్ని ఫిర్యాదులిచ్చినా అప్పటి స్పీపకర్ పట్టించుకోలేదు. ఆ ధైర్యంతోనే కాంగ్రెస్ ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపును ప్రోత్సహిస్తోంది.

# వేసవిలో బయటకు వెళ్తున్నారా..!

ప్రస్తుతం ఎండలు మండిపోతున్నాయి. ఉదయం ఏడు గంటల నుంచి సూర్యుడు ఎండ వేడితో అల్లాడిస్తున్నాడు. ఇక 10,11 మధ్యాహ్నం సమయంలో అయితే ప్రజలు ఇంటి నుంచి బయటకు రావాలి అంటేనే భయపడుతున్నారు. విపరీతమైన ఎండల కారణంగా ప్రజలు బయటికి రాలేకపోతున్నారు. భగ్గుమంటున్న భానుడి ఉగ్రరూపానికి ప్రజలు అల్లాడిపోతున్నారు. ఇలాంటి వేసవికాలంలో అనవసరంగా బయటకు వెళ్లకపోవడమే మంచిది. కానీ కొన్ని కొన్ని సార్లు ఎమర్జెన్సీ పనులు పడినప్పుడు బయటకు వెళ్లక తప్పదు. అయితే అలాంటప్పుడు ఎండకు వెళ్ళేటప్పుడు కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోమని చెబుతున్నారు వైద్యులు. ఒక వేళ వెళ్లాలనుకున్నప్పుడు ప్రొద్దున్న పదకొండు లోపల, సాయంత్రం నాలుగు తరువాత బయట పనులు చక్కబెట్టుకోవాలి. అలాగే ఈ కాలంలో వేసుకునే దుస్తుల నుండి తీసుకునే ఆహారం వరకు కొన్ని జాగ్రత్తలను పాటిస్తే భగభగమండే సూర్యుని కిరణాల తాకిడి నుంచి శరీరాన్ని కాపాడుకోగలమం. ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు ఇంట్లోనే ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో ఎండలో బయటకు వెళ్లవలసి వస్తే ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వెళ్లే ముందు ఒక గ్లాసు నిమ్మరసం, చల్లని పాలు, మజ్జిగ తీసుకోవాలంటున్నారు. అలాగే, తల, చెవులను పూర్తి తెల్లని మెత్తని క్లాత్‌తో కప్పుకోవాలి. ఒక వాటర్ బాటిల్ తప్పనిసరిగా వెంట పెట్టుకోవాలి. ఈ నీళ్లలో కాస్త సాల్ట్, కొన్ని చుక్కల నిమ్మరసం కలిపితే మంచిది. ఏసీ నుంచి డైరెక్ట్‌గా ఎండలోకి వెళ్లవద్దు. అలాగే ఎండలో తిరిగివచ్చి డైరెక్ట్‌గా ఎసి గదికి వెళ్లవద్దు. వడదెబ్బ తగిలిన తర్వాత మళ్లీ ఎండలోకి వెళ్లకూడదు. రోజుకు ఐదారు లీటర్లకు తగ్గకుండా నీరు తాగాలి. సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. త్వరగా జీర్ణం అయ్యే ఆకుకూరలు, పప్పు కూరలు ఉండాలి. నీరు శాతం అధికంగా ఉండే సొరకాయ, దోసకాయ, పొట్లకాయ తీసుకోవాలి. వేడి తగ్గుతుందని కూల్‌డ్రింగ్స్ తాగకూడదు. కొబ్బరి బోండాం, మజ్జిగ తాగండి. వడదెబ్బ వల్ల కళ్లు పొడిబారే అవకాశం ఉంది, సో సన్‌గ్లాసెస్ పెట్టుకోవాలి. ఓఆర్ఎస్, గ్లూకోజ్ నీళ్లు కొంచెం కొంచెంగా తీసుకోవాలి. కీరదోస, పుచ్చకాయ ముక్కల్ని ఎక్కువగా తినాలి. సలాడ్స్, తాజా కాయగూరలు, ఫ్రూట్ జ్యూస్‌లు తీసుకోవటం మంచిది. అలాగే ఎండ ఎక్కువగా వున్న సమయంలో వంట చేయకుండా ఉండాలి. వంట గది తలుపులు, కిటికీలను తీసివుంచి తగినంత గాలి వచ్చేవిధంగా చూసుకోవాలి..వడ దెబ్బకు గురైన వారిని వేడి నీటిలో ముంచిన గుడ్డతో తుడువరాదు. దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుటలో ఏమాత్రం ఆలస్యం చేయరాదు. శరీరాన్ని డీహైడ్రేట్ చేసే ఆల్కహాల్, టీ, కాఫీ కార్బోనేటేడ్ శీతల పానీయాలు మానేయటం మంచిది.. అధిక ప్రోటీన్, ఉప్పు, కారం, నూనె ఉండే పదార్థాలను తీసుకోవద్దు.




# పిల్లలకు చిప్స్ ఇస్తున్నారా?



చిప్స్ అంటే ఇష్టపడని వారు ఎవరుంటారు. చిన్న పిల్లల నుంచి మొదలుకుని పెద్ద వారి వరకు చిప్స్ అంటే ఎంతో ఇష్టంగా తింటుంటారు. చిప్స్ లో కూడా ఎన్నో రకాల ఫ్లేవర్స్ మార్కెట్లో అందుబాటులోకి వస్తున్నాయి.రంగురంగుల కలర్లలో అందరినీ ఆకర్షించే విధంగా చిప్స్ ను ప్యాక్ చేసి మార్కెట్లోకి సప్లై చేస్తుంటారు. అయితే ప్రతి ఒక్కరు ఎంతో ఇష్టంగా తినే చిప్స్ తో ఎన్నో దుష్ప్రభావాలు కలుగుతాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇంతకీ ఈ చిప్స్ తినడంవలన ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ వస్తున్నాయి, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ప్యాకింగ్ చేసిన చిప్స్ ఎక్కువ కాలం నిల్వ ఉండాలంటే వాటిలో సోడియంను ఎక్కువగా వినియోగిస్తారు. ఈ సోడియంను అధికమోతాదులో తీసుకోవడం వలన రక్తపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అలాగే చిప్స్ తయారీ కోసం వినియోగించే నూనె ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని చెబుతున్నారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యం ఎక్కువగా పాడయ్యే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. చిప్స్‌లో నిలువ ఉండే ట్రాన్స్ ఫ్యాట్ శరీరంలో అధిక కొవ్వును పెంచుతుంది. దాంతో ధమనుల్లో రక్త ప్రసరణ తక్కువగా ఉంటుంది. దీంతో గుండె సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. చిప్స్ కారణంగా శరీరంలో అనారోగ్యకరమైన కొవ్వు పెరుగుతుందని చెబుతున్నారు. దీంతో అధిక బరువు పెరిగి ఊబకాయం బారిన పడుతున్నారు. ముఖ్యంగా చిన్నారుల్లో ఈ సమస్య ఎక్కువగా వస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంతే కాదు చిప్స్‌ను నూనెలో ఫ్రై చేయడం వలన అందులో క్యాలరీలు కూడా ఎక్కువగా ఉంటాయని చెబుతున్నారు. అలాగే చిప్స్‌లో ఫైబర్ ఉండకపోవడం వలన చిన్నారులు మలబద్ధకం సమస్య ఎదుర్కోవలసి వస్తుందట. అలాగే చిప్స్‌తో క్యాన్సర్ బారిన పడే అవకాశాలు కూడా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు.

# నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారా



ఈ రోజుల్లో చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్న తెలిసిందే. రాత్రిళ్ళు సరిగా నిద్ర పట్టక అనేక రకాల సమస్యలు బారిన పడుతున్నారు. అంతేకాకుండా రాత్రిళ్ళు నిద్రపోవడానికి ఒక చిన్నపాటి యుద్ధం చేస్తున్నారని చెప్పవచ్చు. ఇక నిద్ర పట్టడానికి ఎన్నో ప్రయత్నాలు కూడా చేస్తూ ఉంటారు. రాత్రిళ్ళు నిద్ర సరిగ్గా పట్టగా ఇబ్బంది పడుతున్న వారు వాటి వెనుక విషయాలు ఏంటో తప్పనిసరిగా తెలుసుకోవాలి. అంటే ఎందుకు నిద్ర పట్టడం లేదు దాని వెనుక ఉన్న కారణం ఏంటి అన్న వివరాలు కూడా తెలుసుకోవాలి.నిద్ర లేకపోవడం వల్ల అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవలసి వస్తుంది. ప్రస్తుతం చాలామంది నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నారు. నిద్రలేమి సమస్య కారణంగా దినచర్య కూడా దెబ్బతింటుంది. చేసే పనిలో ఉత్పాదకత తగ్గుతుంది. మంచి గాఢమైన నిద్రను పొందకపోతే, అందుకు ఇతర కారణాలతో పాటు మీ శరీరంలో విటమిన్ లోపం కూడా కారణం అయ్యి ఉండవచ్చు. అసలు ఏ విటమిన్ లోపిస్తే నిద్రలేమి సమస్య వస్తుంది అనేది ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి. మెలటోనిన్ , సెరటోనిన్ అనే హార్మోన్లు మంచి నిద్రకు కారణంగా భావిస్తారు. విటమిన్ బి6 ఈ రెండు హార్మోన్ల స్రావాన్ని పెంచుతుంది. విటమిన్ బి 6 ఉన్న ఆహారాన్ని ప్రతిరోజు ఆహారంలో చేర్చుకుంటే మంచి నిద్ర వస్తుంది. విటమిన్ బి6 లోపం వల్ల శరీరంలో కారణమైన మెలటోనిన్, సెరోటోనిన్ హార్మోన్ల స్రావం తగ్గుతుంది. దీనివల్ల మనిషి రాత్రిపూట సరిగా నిద్ర పోలేరు. మంచి నిద్ర పోవాలంటే విటమిన్ బి 6 తప్పనిసరిగా తీసుకోవాలి. ప్రతిరోజు పడుకునే ముందు ఒక గ్లాసు పాలు తాగితే విటమిన్ బి 6 పుష్కలంగా లభిస్తుంది. అంతేకాదు వేరుశనగ, చికెన్, ఓట్స్, బాదం వంటి వాటిలో కూడా విటమిన్ %ఎ%6 ఉంటుంది. ఇక మంచి నిద్ర కోసం విటమిన్ బి6 సమృద్ధిగా ఉన్న ఆహారాన్ని తినడంతో పాటుగా యోగాను, వ్యాయామాన్ని తప్పనిసరిగా చేయాలి. అలాగే బాగా ఒత్తిడిని తగ్గించుకోవాలి. అప్పుడే మన హాయిగా నిద్రపో గలుగుతాం.
మంచి నిద్ర మనలను ఆరోగ్యంగా, ఉత్సాహంగా ఉండేలా చేస్తుంది.

# అనారోగ్య సమస్యలున్నవారు అరటి పండు తింటే..?



అరటిపండు వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి అన్న విషయం మనందరికి తెలిసిందే. అరటిపండు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఈ పండుని చిన్న పిల్లల నుంచి పెద్దవారి వరకు ప్రతి ఒక్కరు ఇష్టపడి తింటూ ఉంటారు. కాగా మనకు ఈ అరటిపండ్లు మనకు ఏడాది పొడవునా లభిస్తూ ఉంటాయి. అయితే అరటిపండు ఆరోగ్యానికి మంచిదే కానీ , కొన్ని రకాల అనారోగ్య సమస్యలు ఉన్నవారు ఈ పండ్లు తీసుకోవడం అసలు మంచిది. మరి ఎటువంటి సమస్యలు ఉన్నవారు అరటిపండు తినకూడదు? ఒకవేళ తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. అరటిపండ్లలో అధిక మొత్తంలో సహజ చక్కెర ఉంటుంది. కాబట్టి అరటి పండ్లను డయాబెటిస్ ఉన్నవారు ఎక్కువగా తినకూడదు. అంతేకాదు జీర్ణ సంబంధమైన వ్యాధులతో బాధపడే వారు కూడా అరటి పండ్లను తినకూడదు. డయాబెటిస్ తో బాధపడుతున్న వారు వారికి రక్తంలో చక్కెర మరింత పెరిగి తీవ్ర అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు అరటి పండ్లను తినకుండా ఉంటేనే మంచిది. అలాగే శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్న వారు అరటి పండ్లను తినకూడదు. అంతేకాదు విపరీతమైన జలుబు, దగ్గుతో బాధపడుతున్న వారు కూడా అరటి పండ్లను తినకూడదు. అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు కూడా అరటి పండ్లకు దూరంగా ఉండాలి. మైగ్రేన్ తో బాధపడే వారు అరటి పండ్లను తినకుండా ఉంటేనే మంచిది. మైగ్రేన్ తో బాధపడేవారు అరటిపండ్లను తినకుండా ఉండాలి. ఇది మైగ్రేన్ సమస్యను మరింత పెంచుతుంది. ఇక అజీర్ణ సమస్యలు ఉన్నవారు అరటిపండ్లను చాలా తక్కువగా తినాలి. ఎక్కువ అరటి పండ్లు తింటే జీర్ణ సమస్యలు మరింత పెరుగుతాయి. మలబద్ధకం సమస్య ఉన్నవారు కూడా అరటిపండును తినకుండా ఉండాలి. ఇక లూజ్ మోషన్స్ అవుతున్న వారు విరోచనాలను తగ్గించడానికి అరటి పండ్లను తింటారు కానీ, ఎక్కువ అరటి పండ్లు వీరు కూడా తినడం మంచిది కాదు.

# మునగకాయలు సమస్యలకు చెక్!



సీజన్ ను బట్టి మనకు అందుకు తగ్గట్టుగా పండ్లు కూరగాయలు వంటివి లభిస్తూ ఉంటాయి..అలా వేసవి కాలంలో లభించేటువంటి వాటిలో మునక్కాయలు కూడా ఒకటి.. ఈ మునక్కాయలను మనం ఫ్రైగా అయినా చేసుకోవచ్చు.. లేకపోతే సాంబార్‌గా చేసుకొని తినవచ్చు. డైట్లో భాగంగా మునక్కాయలను చేర్చుకుంటే ఎన్నో ఆరోగ్యమైన అద్భుత ప్రయోజనాలు ఉన్నాయి.. మునగకాయలే కాకుండా మునగ ఆకులతో కూడా ఎన్నో రకాల ప్రయోజనాలు ఉన్నాయి. ఈ ఆకులలో కూడా చాలా పోషకాలు కలిగి ఉన్నాయి. మునక్కాయలలో ఉండేటువంటి విటమిన్స్, యాంటీ ఆక్సిడెంట్స్ మన శరీరానికి ఇమ్యూనిటీని పెంచడానికి సహాయపడతాయి. అలాగే ఇందులో ఉండే విటమిన్ ఏ, క్యాల్షియం, ఐరన్ వంటివి తీసుకోవడం వల్ల ఎముకలు ఆరోగ్యంగా ఉండడానికి సహాయపడతాయి.మునక్కాయలలో ఉండేటువంటి ఫైబర్ వల్ల అజీర్ణం మలబద్ధక సమస్యలకు సైతం నివారణగా పనిచేస్తుంది. దీంతో జీర్ణ వ్యవస్థను కూడా మెరుగుపరచడానికి సహాయపడతాయి.మునక్కాయలలో ఆకులలో కూడా ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉండడం వల్ల ఎక్కువ సేపు కడుపు నిండిన ఫీలింగ్ కూడా కలుగుతుంది. దీనివల్ల బరువు సైతం అదుపులో ఉంచుకునేలా సహాయపడుతుంది. మునక్కాయలలో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ యాసిడ్ వంటివి.. కీళ్లనొప్పున అలర్జీ వంటి లక్షణాలను కూడా తగ్గించడానికి సహాయపడతాయి. వీటిని ప్రతిరోజు తినడం వల్ల శరీరంలో ఉండేటువంటి మంటను సైతం తగ్గిస్తాయట. మునక్కాయలలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి ఎండాకాలం వీటిని తినడం వల్ల డిహైడ్రేషన్ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు.. మునక్కాయలలో ఎక్కువగా కూలింగ్ చేసే గుణం కలిగి ఉంటుంది. అందుకే శరీరంలో అధిక చమట అలసట వంటివి తగ్గించడానికి ఉపయోగపడతాయి. మునక్కాయలను మనం ఏవిధంగా అయినా సరే తినడం వల్ల లాభాలే ఉన్నాయి.. మునక్కాయలు తినడానికి రుచిగానే ఉండడమే కాకుండా శరీరానికి అవసరమైన పోషకాలను కూడా అందించడానికి సహాయపడతాయి.. అందుకే కనీసం నెలలో ఒక్కసారైనా మునక్కాయలను తినడం మంచిదని నిపుణులు తెలియజేస్తూ ఉంటారు.

http://vaasthavanestham.com
వాస్తవ నేస్తం
తెలుగు దిన పత్రిక
ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా...



# స్థానిక వార్తలు

## కర్నాటక మద్యం స్వాధీనం..ముగ్గురు అరెస్టు

**కుప్పం :** ఎన్నికల కోడ్ అమ్మలో ఉన్న నేపథ్యంలో బిసానత్తం వద్ద కారులో కర్ణాటక మద్యం అక్రమంగా తరలిస్తున్న ముఠాని గుడిపల్లి పోలీసులు స్వాధీనం చేసుకుని ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గుడిపల్లి పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ శ్రీనాథ్ మాట్లాడారు..పోలీసులను చూసి ఇద్దరు పారిపోయారన్నారు. కుప్పం రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని విచారించగా, కర్ణాటక నుండి తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరుకు అక్రమంగా కారులో మద్యం తరలిస్తున్నట్లూ విచారణలో వెల్లడైందన్నారు. సుమారు ఒక లక్ష రూపాయలు విలువ చేసే మద్యంను స్వాధీనం చేసుకొని ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు డిఎస్పీ శ్రీనాథ్ తెలిపారు. కేసులో ప్రతిభ కనబరిచిన పోలీసులను డీఎస్పీ అభినందించారు. పోలీసులకు రివార్డ్ లని డీఎస్పీ చేతుల మీదుగా అందించారు.

## తెలంగాణలో గేట్ ఫైట్

**హైదరాబాద్ :** తెలంగాణ పాలిటిక్స్ లో గేట్ ఫైట్ నడుస్తోంది. ఒక్క గేట్ తెరిచాం అన్న సీఎం రేవంత్ కామెంట్ కు అటు గులాబీ దళం, ఇటు కాషాయ దళం నుంచి కౌంటర్ గట్టిగానే వినిపిస్తోంది. గేట్లు తెరవటం కాదు ఉన్న ఎమ్మెల్యేలు పోకుండా చూసుకోవాలంటోంది బీజేపీ. జంప్ అయిన ఒక ఎమ్మెల్యే మీద అప్పుడే అనర్హత వేటు వేయాలని ఫిర్యాదు చేసింది గులాబీ పార్టీ.ఎలక్షన్ షెడ్యూల్ రావడంతో ఎండలతో పోటీ పడి మరీ.. తెలంగాణలో ఎలక్షన్ హీట్ పెరుగుతోంది. అసెంబ్లీ సమావేశాల తర్వాత కాస్త చల్లారిన వాడీవేడీ విమర్శలు.. మళ్లీ ఊపందుకున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఒకే కామెంట్‌తో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య డైలాగ్ వార్ మొదలైంది. గేట్లు తెరిచాం.. ఇక నుంచి అసలు రాజకీయం ఉంటుందన్న రేవంత్ కామెంట్స్ చర్చనీయాంశం అయ్యాయి. బీఆర్ఎస్ అలర్ట్ అయింది. బీజేపీ మాత్రం తగ్గేదేలేదంటోంది. తెలంగాణలో ఎప్పుడైనా డబుల్ ఇంజన్ సర్కార్ రావడం ఖాయమంటున్నారు కమలనాథులు.కాంగ్రెస్‌లో చేరికలు, సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలతో రాజకీయ వేడి మరింత పెరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అభివృద్ధి కోసం కలవడానికి వస్తే సహకరిస్తామని.. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తమకు తాముగా పార్టీలో చేర్చుకోబోమని గతంలో చెప్పారు సీఎం రేవంత్. కేసీఆర్ చేసినట్లు ప్రతిపక్షం లేకుండా చేయమన్నారు. సీన్ కట్ చేస్తే 100 రోజుల పాలన పూర్తి అయింది.. గేట్లు ఓపెన్ చేశామంటూ కామెంట్ చేశారు రేవంత్. అసలు రాజకీయం ఇప్పటి నుంచి చూపిస్తానంటూ చెప్పుకొచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు బీజేపీ సీనియర్ నేత లక్ష్మణ్. రేవంత్‌రెడ్డి ప్రభుత్వాన్ని బీజేపీ పడగొట్టబోదని, అలాగని ప్రభుత్వం పడిపోతుంటే తాము నిలబెట్టలేమన్నారు. రేవంత్ రెడ్డి గేట్లు తెరిచామంటున్నారని.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆ గేట్ల గుండా బయటకు వెళ్లకుండా జాగ్రత్తపడాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత తెలంగాణలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావడం ఖాయమన్నారు లక్ష్మణ్.ప్రజా ప్రతినిధులు పార్టీ మారతుండటంతో అలర్ట్ అయింది బీఆర్ఎస్. కాంగ్రెస్‌లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్‌ను కోరారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. దానం నాగేందర్‌పై తీవ్ర విమర్శలు చేసిన కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఎలా చేర్చుకున్నారని ప్రశ్నించారు బీఆర్ఎస్ నేతలు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మూడు నెలల్లోపు అనర్హత వేటు పడాల్సిందేనంటున్నారు. ఆపరేషన్ ఆకర్ష్ పాలిటిక్స్ ఆసక్తికరంగా మారాయి. గేట్లు తాము కూడా ఓపెన్ చేస్తామంటోంది బీఆర్ఎస్. కాంగ్రెస్ ఓపెన్ చేసిన గేట్ల నుంచి ఎమ్మెల్యేలు పోకుండా చూసుకోవాలని బీజేపీ కౌంటర్ ఇస్తుంది.

## గులాబీతోనే... గులాబీ వెంటే




**హైదరాబాద్ :** భారత రాష్ట్ర సమితి నేతలకు పెద్ద కష్టం వచ్చింది. వారిపై రోజూ .. పార్టీ మారుతున్నారన్న ప్రచారం జరుగుతోంది. దీంతో సీనియర్ నేతలు మీడియా ముందుకు వచ్చి తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని పార్టీ మారేఉద్దేశం లేదని అంటున్నారు. అయితే రోజుకో సీనియర్ నేత పార్టీకి గుడ్ బై చెబుతూండటంతో వారి మాటలను అనుమానాస్పదంగానే చూస్తున్నారు. తాజాగా మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్ రావు, శ్రీనివాస్ గౌడ్ తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను బీజేపీలోకి చేరుతున్నట్లు వస్తున్న వార్తలపై బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మండిపడ్డారు. తాను బీజేపీలో చేరుతున్నాననడం అవాస్తవమనిస్పష్టం చేశారు. అయోధ్య గుడికి వెళ్తే బీజేపీలో చేరినట్టా అని ప్రశ్నించారు. తానేంటో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు తెలుసని అన్నారు. కొందరు కోడిగుడ్డు మీద ఈకలు పీకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు ప్రచారం చేస్తే పరువు నష్టం దావా వేస్తానని హెచ్చరించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రలోభాలు పెట్టినప్పటికీ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ లొంగలేదనిమాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ బహుజనుల కోసం పోరాడుతుందనే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఆర్ఎస్‌లో చేరారని పేర్కొన్నారు. ఈ మేరకు పార్టీలోకి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు స్వాగతం పలికారు.బీఆర్ఎస్ పార్టీలా దేశంలో బహుజనుల కోసం పోరాడిన పార్టీ ఉన్నదా అని ఆయన ప్రశ్నించారు.బీఆర్ఎస్ పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రంగా ఖండించారు.బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదు..పార్టీని కాపాడుకునేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన తేల్చిచెప్పారు. వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యతో కలిసి ఎర్రబెల్లి దయాకర్ రావు మీడియాతో మాట్లాడారు. ఇతర పార్టీల్లోకి వెళ్లేముచ్చటనే లేదని స్పష్టంగా చెబుతున్నాను. బీఆర్ఎస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకొచ్చేందుకు కష్టపడి పని చేస్తాను. ప్రతిపక్షంలో కూడా పని చేసిన సందర్భాలు ఉన్నాయి. చాలా మంది సీఎంలను కూడాఎదుర్కొన్నాను. పార్టీలోకి రాకపోతే వర్ధన్నపేటను ఎస్సీ రిజర్వ్‌డ్ చేస్తాను.. ఎక్కడ పోటీ చేయనివ్వకుండా చేస్తానని రాజశేఖర్ రెడ్డి బెదిరించారు. ఎంపీగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలోకి లాగేందుకు ప్రయత్నం చేశారు.ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కూడా పార్టీలో చేర్చుకోవాలని ప్రయత్నం చేశారు. కానీ తనను పాలకుర్తి ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు. కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా బీఆర్ఎస్‌ను వీడే ప్రసక్తే లేదన్నారు.

# ఆపినా ఆగేదెవరు?



**హైదరాబాద్ :** ఇప్పుడు అనుకుని ఏం లాభం..? అవసరం లేకపోయినా.. ప్రతిపక్షాలను నిర్వీర్యం చేయాలని అనుకున్నప్పుడు ఉండాలి. ప్రత్యర్థి పార్టీలను పూర్తిగా శాసనసభలో కనపడకుండా చేయాలన్న కుట్రపూరితమైన ఆలోచన చేయకపోతే నేడు ఈ దుస్థితి వచ్చేది కాదు. నాయకులది తప్పు కాదు. వాళ్లు అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలో చేరతారు. వారికి ఐదేళ్లు పవర్ ఒక్కటే కావాలి. 2014లోనూ, 2018లోనూ నాడు బీఆర్ఎస్ అవలంబించిన పద్ధతినే నేడు కాంగ్రెస్ అను సరిస్తుంది. అందులో తప్పుపట్టడానికి పెద్దగా ఏమీ లేదు. ప్రజలు అంతిమ తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. అంతే తప్ప నాడు కండువాలు కప్పి నేడు వాళ్లు కప్పుతుంటే.. కయ్ కయ్ మని అరుస్తూ.. సుద్దులు చెప్పడాన్ని మాత్రం ఎవరూ పెద్దగా పట్టించుకోరు. తెలంగాణలో తనకు తిరుగులేదని భావించిన కేసీఆర్ గత తొమ్మిదేళ్లలో పార్టీలను కకావికలం చేయాలని భావించారు. ఇక్కడ బలమున్న పార్టీలను సరే.. బలహీన పార్టీలను కూడా వదిలిపెట్టలేదు. టీడీపీ, వైసీపీలకు ఇక్కడ చోటు లేదని తెలిసినా ఆ పార్టీలో గెలిచిన కొద్ది మంది ఎమ్మెల్యేలను తనలో కలిపేసుకున్నారు. శాసనసభ పక్షాన్ని బీఆర్ఎస్ లో కలిపేసి విజయదరహాసం చేశారు. ఒక్క బీజేపీ మినహా అన్ని పార్టీల నేతలను ప్రగతి భవన్ కు రప్పించుకని మరీ వారిని తన పార్టీలోకి రప్పించుకున్నారు. నాయానో, భయానో తెలియదు కానీ.. ఒక దశలో వేరే పార్టీలకు ఓట్లు వేయడం అనవసరమన్న అభిప్రాయాన్ని ప్రజల్లో కల్పించారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్.వాళ్లు సహకరించక పోతే ఇక అంతేనా? ఓటమి తర్వాత... కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయింది. ఓటమి తర్వాత తానేంటో ఆయనకు అర్థమయింది. పార్టీ వీడి వెళ్లిన వారిని ఇక చేర్చుకోబోనని ఉన్నవారిని కాపాడుకునే ప్రయత్నంలో పడ్డారు గులాబీ బాస్. కానీ బీఆర్ఎస్ లో దొరకని స్వేచ్ఛ కాంగ్రెస్ లో దొరుకుతుందనుకుంటే వాళ్లను ఆపేదెవరు? ఇప్పటికే అనేక మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నేతలతో టచ్ లో ఉన్నారు. ఎంపీలతో పాటు ఎమ్మెల్యేలు కూడా పార్టీని వీడేందుకు సిద్ధమవుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. కాంగ్రెస్ కూడా ఈ పనిని చేయడం మంచిది కాదు. కానీ దాని అవసరం అలాంటిది. అరకొర మెజారిటీ రావడం, ప్రభుత్వాన్ని కూలగొడతామంటూ బీఆర్ఎస్, బీజేపీ నేతలు పదే పదే సవాళ్లు విసురుతుండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో అది గేట్లు తెరిచేసింది. దీనిని తప్పు పట్టలేని పరిస్థితి..కేసీఆర్ హయాంలో మాదిరిగానే? ఇప్పుడు గగ్గోలు పెట్టి... ప్రజాస్వామ్యం అని ఇప్పుడు గగ్గోలు పెట్టి ప్రయోజనం లేదు. ఆ ఆలోచన గత పదేళ్లలో గులాబీ బాస్ కు ఎందుకు రాలేదు? పార్టీ మారిన వారిపై స్పీకర్ అనర్హత వేటు వేయాల్సిం దేనంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలు సుద్దులు చెబుతుండటం చూస్తుంటే... గురిగింజ సామెత గుర్తుకు రాకమానదు. నాడు కేసీఆర్ ఇతర పార్టీల ఎమ్మెల్యేలను ఆహ్వానించి ఆ పార్టీలను ఇబ్బంది పెట్టకుండా ఉంటే.. ఇప్పుడు ఏం మాట్లాడినా కొంత అర్థముండేది. కానీ నాడు నువ్వు చేసిందే.. వాళ్లు నేడు చేస్తున్నారు.. ఇప్పుడు చేయా ల్సింది.. మౌనంగా ఉండటం తప్ప ఇంకా ఏది చేసినా జనాల కు కూడా ఏవగింపుగా ఉం టుంది తప్ప మరొకటి కాదన్నది ఆ పార్టీ నేతలు గుర్తుం చుకోవాలి. అందుకే అన్నారు.. నీవు నేర్పిన విద్యయే.. అన్న సామెత గులాబీ బాస్ కు అచ్చుగుద్దినట్లు సరిపోతుంది.

# వరుస కేసులతో మల్లారెడ్డి



**హైదరాబాద్ :** పాలమ్మిన, పూలమ్మిన, కష్టపడ్డ, పైకొచ్చిన.. అంటూ ఓవర్ నైట్ లో సోషల్ మీడియా స్టార్ అయిన మాజీ మంత్రి మల్లారెడ్డికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షాక్ ల మీద షాక్ లు ఇస్తున్నారు. దుండిగల్ పరిధిలో చెరువు శిఖం భూముల్లో మల్లారెడ్డి నిర్మించిన కాలేజీ నిర్మాణాలను అధికారులు ఇటీవల కూల్చేశారు. ఇది మర్చిపోకముందే మైసమ్మగూడలోని ఆయన కాలేజీల్లో ఐటి అధికారులు సోదాలను నిర్వహిస్తున్నారు. మొత్తం పదిమంది అధికారుల బృందం ఈ సోదాల్లో పాల్గొంది. మేనేజ్మెంట్ కోట సీట్లను బ్లాక్లో అమ్ముకున్నారనే ఆరోపణలతో అధికారుల బృందం ఈ సోదాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. కాలేజీలో పనిచేస్తున్న సిబ్బందిని అధికారులు ప్రశ్నించారని సమాచారం.. ఆదాయానికి మించిన ఆస్తులు, బంధువుల పేరుతో రిజిస్ట్రేషన్ చేయించిన భూముల వివరాలను ఐటి అధికారులు గుర్తించారని ప్రచారం జరుగుతున్నది. ఆదాయం బాగానే ఉన్నప్పటికీ పన్ను ఎగ్గొట్టారని మల్లారెడ్డి పై తీవ్ర విమర్శలు ఉన్నాయి.. ఆ దిశగానే పలు కీలక రికార్డులను అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. మల్లారెడ్డి అగ్రికల్చర్ ప్రైవేట్ యూనివర్సిటీలో విద్యార్థులను డిటైన్ చేయడంపై పెద్ద ఎత్తున విమర్శలు చెలరేగాయి. మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఆందోళనలు నిర్వహించారు. మల్లారెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అదికూడా మల్లారెడ్డి యూనివర్సిటీలోనే కావడం విశేషం. ఈ ఘటనపై మల్లారెడ్డి కోడలు స్పందించారు. విద్యార్థులు దిష్టిబొమ్మ దహనం చేయడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. దీని వెనుక హనుమంతరావు కుట్ర దాగుందని ఆమె ఆరోపించారు. ఈ ఘటన మర్చిపోకముందే మల్లారెడ్డి విద్యాసంస్థల్లో ఐటీ అధికారులు దాడి చేయడం విశేషం. గత ఏడాది కూడా ఐటి అధికారులు ఇదే స్థాయిలో మల్లారెడ్డి విద్యా సంస్థలపై దాడులు నిర్వహించారు. అప్పట్లో కీలక రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఆ తర్వాత ఈ వ్యవహారం సద్దుమణిగింది. ఇప్పుడు తాజాగా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్ళీ ఐటి దాడులు మొదలయ్యాయి. ఈ ఐటి విభాగానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో స్వేచ్ఛ ఇచ్చినట్టు ప్రచారం జరుగుతోంది. అయితే ఆ సోదాల్లో ఎలాంటి విషయాలు బయటకు వచ్చాయనేది సాయంత్రం అధికారులు వెల్లడించే అవకాశం ఉంది.వరుస దాడులు, కూల్చివేతల నేపథ్యంలో మల్లారెడ్డి పార్టీ మారతారని ప్రచారం జరుగుతోంది. ఇటీవల రేవంత్ రెడ్డి తనకు దోస్తని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.. ఇక సోమవారం తన నియోజకవర్గ పరిధిలోని కొంతమంది నాయకులతో మల్లారెడ్డి సమావేశ మయ్యారు. పార్టీ మారతా నని వారి ఎదుట ప్రస్తావించినట్టు ప్రచారం జరుగుతు న్నది. అయితే ఇప్పటికే రేవంత్ రెడ్డి గేట్లు తెరిచారు. చేవెళ్ల సిట్టింగ్ ఎంపీ రంజిత్ రెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇంకా చాలా మంది లైన్ లో ఉన్నట్టు తెలుస్తోంది. అధికారంలో ఉన్నప్పు డు మల్లారెడ్డి రేవంత్ రెడ్డిని లక్ష్యంగా చేసుకొని తీవ్ర విమర్శ లు చేశారు. మరి రేవంత్ రెడ్డి మల్లారెడ్డి రాకను స్వాగతి స్తారా? లేదా? అనే ప్రశ్నలకు సమాధానాలు లభించాల్సింది ఉంది.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులు





**హైదరాబాద్ :** తెలంగాణ ఎంపీ అభ్యర్థుల ఎంపికను కొలిక్కి తెస్తోంది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పటికే నలుగురు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది ఏఐసీసీ. మరో 9మంది అభ్యర్థులతో రెండో జాబితాను సిద్ధం చేసింది. ఏ క్షణమైనా తెలంగాణ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థుల రెండో జాబితా రిలీజ్ కానుంది. సెకండ్ లిస్టులో హైదరాబాద్ ఎంపీ అభ్యర్థిగా షానవాజ్, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, చేవెళ్ల నుంచి రంజిత్ రెడ్డి, మల్కాజిగిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి పేర్లు కన్ ఫర్మ్ అయ్యాయి.ఇక భువనగిరి నుంచి పైళ్ల శేఖర్ రెడ్డి, ఆదిలాబాద్ అభ్యర్థిగా డాక్టర్ సుమలత, వరంగల్ అభ్యర్థిగా పసునూరి దయాకర్, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీ, మెదక్ నుంచి నీలం మధును బరిలోకి దించనుంది కాంగ్రెస్. ముదిరాజ్ ఈక్వేషన్ తో నీలం మధు లక్కీ ఛాన్స్ కొట్టినట్లు తెలుస్తోంది.రెండో జాబితాలో 9 స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై స్పష్టత వచ్చినట్లు పార్టీ వర్గాల సమాచారం. సెంట్రల్ ఎలక్షన్ కమిటీలో ఈ జాబితాపై క్లియరెన్స్ చేసి ఇవాల్టి రాత్రికి లేదా రేపు ఉదయం రెండో జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దిగనున్నారని తెలుస్తోంది. ఆయనకు సికింద్రాబాద్ టికెట్ కన్ ఫర్మ్ చేసినట్లు సమాచారం.చేవెళ్ల సిట్టింగ్ ఎంపీగా ఉన్న గడ్డం రంజిత్ రెడ్డి ఇటీవలే బీఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ లో చేరారు. ఆయనకు చేవెళ్ల ఎంపీ టికెట్ కన్ ఫర్మ్ చేశారు. వాస్తవానికి వికారాబాద్ జెడ్పీ చైర్ పర్సన్ గా ఉన్న సునీతా మహేందర్ రెడ్డికి చేవెళ్ల ఎంపీ టికెట్ ఇస్తారని మొదట్లో ప్రచారం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు చేసిన ఫ్లాష్ సర్వేలో సునీతా మహేందర్ రెడ్డి కంటే.. సిట్టింగ్ ఎంపీగా రంజిత్ రెడ్డికి గెలుపు అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సర్వే రిపోర్టులో తేలింది.చేవెళ్ల నుంచి అనుకున్న సునీతా మహేందర్ రెడ్డిని.. మల్కాజిగిరి నుంచి బరిలోకి దింపాలని నిర్ణయించారు. నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి మల్కాజిగిరి నుంచి బరిలోకి దిగుతారని మొదట్లో చర్చ జరిగింది. కొన్ని అనివార్య కారణాలతో ఆయనను పార్టీలోకి తీసుకోలేదు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాపై పట్టున్న నేత కావడంతో మల్కాజిగిరి టికెట్ ను సునీతా మహేందర్ రెడ్డికి ఖరారు చేసినట్లు సమాచారం. భువనగిరి టికెట్ కోసం హేమాహేమీలు పోటీ పడ్డారు. ఫైనల్ గా బీఆర్ఎస్ తరపున భువనగిరి సిట్టింగ్ ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయిన పైళ్ల శేఖర్ రెడ్డిని కాంగ్రెస్ లోకి తీసుకుని ఆయనకు టికెట్ ఇవ్వాలని దాదాపుగా నిర్ణయం జరిగినట్లుగా పార్టీ వర్గాల సమాచారం.

# అనుష్క నెక్ట్స్ మూవీ టైటిల్ ఫిక్స్



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి గత ఏడాది మిస్ శెట్టి మిస్టర్ పొలి శెట్టి సినిమాతో ప్రేక్షకులను పలకరించిన విషయం తెలిసిందే. నవీన్ పొలిశెట్టితో కలిసి నటించి అలరించింది. ఈ క్రేజీ ఫన్, రొమాంటిక్ ఎంటర్‌టైనర్ ఆడియెన్స్ ని ఆకట్టుకోవడంలో సక్సెస్ అయ్యింది. అయితే మొదట్లో ఈ సినిమా విడుదల కాకముందు మొదట నెగిటివ్ గా వార్తలు వినిపించాయి. కానీ ఆ తర్వాత సినిమా విడుదల అయి మంచి ఫన్ క్రియేట్ అవ్వడంతో ప్రేక్షకులను నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇది ఇలా ఉంటే ఈ సినిమా తర్వాత కాస్త గ్యాప్ తీసుకున్న అనుష్క ప్రస్తుతం తమిళం తెలుగు సినిమాలలో నటిస్తూ బిజీగా ఉంది.క్రిష్ దర్శకత్వంలో ఆమె ఒక సినిమాకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తాజాగా ఈ మూవీ టైటిల్‌ని ప్రకటించారు. ఈ మూవీకి ఘాతి అనే పేరుని ఖరారు చేశారు. అయితే గతంలో శీలవతి అనే పేరు ఫిక్స్ చేసినట్లు వార్తలు వినిపించాయి. కానీ ఎవరూ ఊహించని టైటిల్‌ని వెల్లడించడం విశేషం. పాన్ ఇండియా మూవీగా దీన్ని తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రిష్. తాజాగా ఈ మూవీ ఓటీటీ ఫైనల్ అయ్యింది. అమెజాన్ ప్రైమ్ ఈ మూవీ ఓటీటీ హక్కులను సొంతం చేసుకుంది. సినిమా విడుదల తర్వాత ఇది అమెజాన్‌లో రాబోతున్నట్టు వెల్లడించారు. అమెజాన్ సంస్థ నేడు తమ సంస్థలో రాబోతున్న సినిమాలను ప్రకటించింది. అందులో ఘాతి ఉండటం విశేషం. లేడీ ఓరియెంటెడ్ కథతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఒక సమస్యలో ఇరుక్కున్న మహిళా వ్యాపారవేత్త దాన్నుంచి ఎలా బయటపడింది, అందుకు ఎలాంటి స్ట్రగుల్ ఫేస్ చేసింది అనే కథతో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారట. అనుష్క ఇప్పుడు మరో మహిళా ప్రాధాన్యత కలిగిన సరికొత్త స్క్రిప్ట్ తో రాబోతుంది. ఈ మూవీని యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుంది. అయితే ఈ సినిమా తప్పకుండా సక్సెస్ అవుతుంది అని మూవీ మేకర్స్ తో పాటు అభిమానులు కూడా నమ్మకంగా ఉన్నారు. ఈ సినిమా సక్సెస్ అవుతే కనుక స్వీటీ కమ్ బ్యాక్ ఇవ్వడం ఖాయం.

# నా ఫేవరేట్ హీరో అతనే..



తెలుగు సినీ ప్రేక్షకులకు హీరోయిన్ కాజల్ అగర్వాల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. కాజల్ ప్రస్తుతం వరుసగా సినిమాలలో నటిస్తూ దూసుకుపోతున్న విషయం తెలిసిందే.తేజ దర్శకత్వంలో వచ్చిన లక్ష్మీ కల్యాణం సినిమాతో తెలుగు సినిమా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చింది కాజల్.కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన ఈ మూవీ 2007లో విడుదల అయ్యి ఈ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. కానీ కాజల్ నటనకు గాను మంచి మార్కులు పడ్డాయి.ఆ తర్వాత 2009లో హీరో మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ హీరోగా రాజమౌళి దర్శకత్వంలో మగధీర చిత్రంలో హీరోయిన్ గా నటించింది. తర్వాత కాజల్ కు టాలీవుడ్ లో మంచి బ్రేక్ వచ్చి పడింది. దాంతో ఈ చిన్నదాని క్రేజ్ పెరిగిపోయింది. ఆ తర్వాత మహేష్ బాబు, రామ్ చరణ్, ఎన్టీఆర్, ప్రభాస్, అల్లు అర్జున్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి స్టార్ హీరోయిన్ గా గుర్తింపు తెచ్చుకుంది కాజల్. పెళ్లి అయిన తర్వాత కూడా కాజల్ అగర్వాల్ క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ప్రస్తుతం కూడా బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తోంది. కాగా దాదాపు తెలుగులో టాప్ స్టార్స్ సరసన నటించిన కాజల్ తాజాగా తన ఫేవరెట్ హీరో ఎవరు అన్న విషయాన్ని తాజాగా తెలియజేసింది. ఆయనెవరో కాదు యంగ్ టైగర్, గ్లోబల్ స్టార్ ఎన్టీఆర్. ఆయనతో నటించడమంటే చాలా ఇష్టమట. ఇక తమిళంలో విజయ్ దళపతి తన ఫేవరెట్ హీరో అని నిర్మోహమాటంగా తెలియజేసింది. ప్రస్తుతం కాజల్ చేతిలో రెండు మూడు సినిమాలు ఉన్నాయి. ఒకవైపు సినిమాలలో నటిస్తూనే మరొకవైపు తన భర్త కొడుకుతో కలిసి విలువైన సమయాన్ని గడుపుతూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. అప్పుడప్పుడు పలు కమర్షియల్ యాడ్స్ లో కూడా నటిస్తోంది..

## హీరోయిన్ సురభికి తప్పిన ప్రమాదం

హీరోయిన్ సురభికి తృటిలో పెను ప్రమాదం తప్పింది. ఆమె ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం ఏర్పడింది. ఫలితంగా గాల్లో ఉన్న విమానం కంట్రోల్ తప్పి కిందపడబోయింది.పైలెట్ చాకచక్యంగా వ్యవహరించడంతో ప్రమాదం తప్పి..ఫ్లైట్ సురక్షితంగా ల్యాండ్ అయింది. ఈ విషయాన్ని సురభి ఇన్‌స్టా వేదికగా తెలియజేస్తూ.. చావు నుంచి తప్పించుకున్నామని చెప్పుకొచ్చింది. 'నేను విమానంలో ప్రయాణిస్తుండగా ఎప్పుడూ జరగని సంఘటన ఎదురైంది. చావు అంచుల వరకు వెళ్ళొచ్చాను. నేను ప్రయాణిస్తున్న విమానంలో సాంకేతిక లోపం వల్ల ప్రమాదం జరిగే పరిస్థితి ఏర్పడింది. ఫ్లైట్ కంట్రోల్ లో లేకుండా పోయింది. నాతో పాటు ఫ్లైట్ లో ఉన్నవాళ్ళంతా చాలా భయపడ్డారు. కానీ పైలెట్ జాగ్రత్త వల్ల సురక్షితంగా ల్యాండ్ చేశారు.కానీ కొన్ని గంటల తర్వాత పైలెట్ సురక్షితంగా ఫ్లైట్ ల్యాండ్ చేశారు. ఆ ఘటనని ఊహించుకుంటేనే భయంగా ఉంది. చావు నుంచి తప్పించుకున్నాను. జస్ట్ మిస్. ఇలా జరగడంతో నాలో ఉన్న పాజిటివ్ థింకింగ్ మీద నాకు మరింత నమ్మకం పెరిగింది' అని సురభి రాసుకొచ్చింది. బీరువా, ఎక్స్ ప్రెస్ రాజా, ఒక్క క్షణం లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులను దగ్గరైంది సురభి. ఆ తర్వాత పలు సినిమాల్లో నటించినా సురభికి తగిన స్థాయిలో గుర్తింపు రాలేదు. దీంతో ఈ బ్యూటీ కోలీవుడ్‌కి షిఫ్ట్ అయింది. అక్కడ అడపాదడపా సినిమాలు చేస్తోంది. చిరంజీవి 'విశ్వంభర'లో కీలక పాత్ర పోషిస్తోంది.



# గోల్డెన్ డ్రెస్‌లో మలబారు సోయగం మాళవికా మోహనన్



సోషల్ మీడియాను షేక్ చేయాలంటే నా తర్వాతే ఎవరైనా అంటోంది మలబారు సోయగం మాళవిక మోహనన్ ఎప్పుడూ సోషల్ మీడియాలో చురుకుగా ఉండే ఈ భామ ఆన్‌లైన్‌లో పోస్ట్ పెట్టిందంటే చాలు పనులన్నీ పక్కన పెట్టి మరీ ఎగబడి చూసేందుకు రెడీ అవుతుంటారు నెటిజన్లు. రోజు రోజుకీ కొత్త కొత్తగా కనిపిస్తూ అందానికే అసూయ పుట్టేలా చేస్తుంది. తాజాగా ఈ భామ అమెజాన్ ప్రైమ్ ఈవెంట్‌లో గోల్డెన్ కలర్ కాస్ట్యూమ్స్‌లో హొయలు పోయింది. తన అప్‌కమింగ్ సినిమా లాంఛ్ ఈవెంట్‌లో సందడి చేసింది. స్టన్నింగ్ లుక్స్‌తో కెమెరాకు ఫోజులిచ్చింది. బ్లూ కార్పెట్‌పై మాళవిక మోహనన్ వాక్ చేస్తున్న విజువల్స్ కుర్రకారుకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. మాళవికా మోహనన్ ఇప్పటికే రెడ్ డ్రెస్‌లో హొయలుపోతున్న ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. మరోవైపు పోర్చుగల్ వెకేషన్ లో అందమైన ఐలాండ్ ప్రాంతంలో బ్లాక్ షాట్ డ్రెస్‌లో స్టైలిష్ గాగుల్స్ పెట్టుకుని దిగిన త్రోబ్యాక్ స్టిల్స్‌ను షేర్ చేసుకోగా అందరి మనసు దోచేస్తున్నాయి. మాస్టర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన మాళవిక మోహనన్.. ప్రస్తుతం ప్రభాస్-మారుతి కాంబోలో వస్తున్న హారర్ కామెడీ ప్రాజెక్ట్ రాజాసాబ్‌లో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. తమిళంలో రెండు సినిమాల్లో నటిస్తుండగా.. చిత్రీకరణ దశలో ఉన్నాయి.



# విడుదల తేదీ ఫిక్స్ చేసుకున్న సుహాస్ 'ప్రసన్నవదనం'

టాలీవుడ్ యువ నటుడు సుహాస్ మరో డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ముందుకువస్తున్నాడు. ఇప్పటికే 'అంబాజీపేట మ్యారేజీ బ్యాండు' సినిమాతో హిట్ కొట్టిన ఈ హీరో తాజాగా 'ప్రసన్నవదనం' అంటూ వస్తున్నాడు. ఈ సినిమాకు అర్జున్ వైకే దర్శకత్వం వహిస్తుండగా.. పాయల్ రాధాకృష్ణ, రాశీ సింగ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి టీజర్ విడుదల చేయగా.. ప్రేక్షకుల వద్ద నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ విడుదల తేదీని అనౌన్స్ చేసింది.

ఈ మూవీని సమ్మర్ కానుకగా మే 03న విడుదల చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. ఇక లిటిల్ థాట్స్ సినిమాస్, అర్హ మీడియా బ్యానర్‌పై మణికంఠ ప్రసాద్ రెడ్డి సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నారు.ఫేస్ బ్లైండ్‌నెస్ అనే వ్యాధితో బాధపడుతున్న వ్యక్తికి ఒక సమస్య ఎదురవుతుంది. ఇక ఆ సమస్య నుంచి అతడు ఎలా బయటపడ్డాడు అనేది సినిమా స్టోరీ.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com